Regd No. M 3289 విడిప్రతి అణా Regd No. N 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 1024 5h జులై ౧౫వ తేది ౧౯౩౭ గురువారము అర్ధసం॥ చందా ౩

సంపుటము ౧౨ } ట్రూపుబజారు హైద్రాబాదు - దక్కన్ { సంచిక ౨౦

ఫా. శ. ౧౯౪౯ == శ్రీ ఈశ్వర సం॥ ఆషాఢ శు ౧౧ గురువారము == ౧౨ మహారేవరు ౧౩౫౬ ఫ.

ఉద్యాన కృషి

రాజవైద్య, డాక్టరు పింగిళి లింబాద్రిరెడ్డిగారు

టేబిల్ నెం. ౧ ఏ.

[illegible]

చిక్కుడు (Sabre bean)

[illegible]

చౌచౌ (Cho Cho)

[illegible]

పొడ కాకర (Baloon)

[illegible]

గుమ్మడి (Pumpkin)

[illegible]

బూడిద గుమ్మడి Waxgourd

[illegible]

దోసకాయ (Cucumber)

[illegible]

టేబిల్ నెం. ౧ బి.

బీర (Angularcourd)

భూమిని సిద్ధపరచుట

[illegible]

కాపాడుట

[illegible]

గుణము

[illegible]

ఎరువులు, రోగములు, నివారణములు,

[illegible]

సొర-ఆనపకాయ (Bottle gourd)

భూమిని సిద్ధపరచుట: బీరకవలెనే

కాపాడుటకును: బీరకవలెనే

గుణము

[illegible]

ఎరువు: బీరకవలెనే

రోగము, నివారణ

[illegible]

కాకర (Bitter gourd)

భూమిని సిద్ధపరచుట: బీరకవలెనే

కాపాడుటకును: బీరకవలెనే

గుణము: [illegible]

ఎరువు: బీరకవలెనే

రోగనివారణ: బీరకవలెనే

పొట్ల

భూమిని సిద్ధపరచుట: బీరకవలెనే

కాపాడుట: బీరకవలెనే

గుణము: [illegible]

ఎరువు: బీరకవలెనే

రోగనివారణ: బీరకవలెనే

చిక్కుడు (Creeper beans)

భూమిని సిద్ధపరచుట: బీరకవలెనే

కాపాడుటకును: బీరకవలెనే

గుణము: [illegible]

ఎరువు: బీరకవలెనే.

రోగనివారణ: [illegible]

బీన్సు (Beans)

భూమిని సిద్ధపరచుట: బీరకవలెనే

కాపాడుటకును: బీరకవలెనే

గుణము: చిక్కుడువలెనే.

ఎరువు: బీరకవలెనే

రోగనివారణ: బీరకవలెనే

చిక్కుడు

భూమిని సిద్ధపరచుట: బీరకవలెనే.

కాపాడుట: బీరకవలెనే.

గుణము: [illegible]

ఎరువు: బీరకవలెనే.

రోగనివారణ: [illegible]

చౌచౌ (Cho cho)

భూమిని సిద్ధపరచుట: బీరకవలెనే

కాపాడుటకు: బీరకవలెనే

గుణము: [illegible]

ఎరువు: బీరకవలెనే

రోగనివారణ: బీరకవలెనే

పొడకాకర

భూమిని సిద్ధపరచుట: బీరకవలెనే,

కాపాడుట: బీరకవలెనే

గుణము: [illegible]

ఎరువు: బీరకవలెనే,

నివారణ: చిక్కుడువలెనే

గుమ్మడి [Pumpkin]

భూమిని సిద్ధపరచుట: బీరకవలెనే

కాపాడుట: బీరకవలెనే

గుణము: [illegible]

ఎరువు: బీరకవలెనే

రోగనివారణ: [illegible]

బూడిద గుమ్మడి [Waxgourd]

భూమిని సిద్ధపరచుట: బీరకవలెనే

కాపాడుట: బీరకవలెనే

గుణము: [illegible] మూత్రలము.

ఎరువు: బీరకవలెనే.

రోగనివారణ: బీరకవలెనే

దోస

భూమిని సిద్ధపరచుట: బీరకవలెనే.


కాపాడుట: బీరకవలెనే

గుణము: [illegible] మూత్రలము, [illegible]

ఎరువు: బీరకవలెనే.

రోగనివారణ: గుమ్మడివలెనే.

మా చిన్న కథ



"బల్సినవాడ్దే బద్ధు"

—బి. నరసింహంగారు

"మా జూబ్లీ సంచిక్కి మీరో వ్యాసం"
"రెండురోజుల్లో రాసి బంపాలి. కాదు"
"తప్పకబంపి తీరాలి, మాకు, మా"
"పత్రిక్కి మీ వ్యాసం ప్రకటించుటం"
"గౌరవమని నిరీక్షిస్తున్నాం"

ఇదేడిటర్గారి ఫర్మాను. రెండుమూడీలాటి ఫర్మానాలు రాలిపడ్డాయి. యేమిటాని విచారించా. బంపటమా, మానటమా? సందేహిస్తూండంగ్నే యెడిటర్గారొచ్చి తప్పక యిచ్చితీరాలని బతిమాలారు. గత్యంతరం లేక మాటిచ్చా.

మందెలా మొదలెట్టం? పొగుబాటు కావాలి. కలం, కాయిదం, సిరాబుడ్డి తయారెట్టా: చేమూతయారయ్యా. కాని విషయం? అయోమయంగావుంది. వ్యాస కర్మాగారాన్నుండి తిన్నగా నలికెళ్ళా, ఆలోచిస్తూంటే రక్తంలో వేడిపుట్టి విషయం తేల్తుందని పచారు మొదలెట్టా. తట్టకపోతే ఆలోచనా సౌధం నందేమైన లాగేదామని నిశ్చయించా.

స్వతంత్రరచనాన్కి-దే పెద్దలోటు. యిదే లేకుంటే హాయిగావుండేది. యెడిటర్లకున్న సుఖం అస్మదాదులకులేదుగా వారిది పెట్టిపుటిన జీవితం, ఆలోచించండి. వారికి చేయాల్సిందేముంది? హాయిగా అఫీసుకెళ్టం, టెల్గ్రాములు చూచుకోవటం, వచ్చిన వ్యాసాల్ని చదివి పారేయటం, సమకాలికాభిప్రాయాల చక్కగా చదివి చప్పున గ్రహించటం, వాన్లోనిరహస్యంగ్రహించి దండగుచ్చటం, శబ్దజాలాల్లో వ్యాసంలాగేయుటమేగా చేయాల్సింది. అస్మదాదులక్కి నూతనవిషయాలు, నూతనభావాలు, నూతనసమస్యలు, నూతనరహస్యాలు, నూతన సక్కి-వ ప్రపంచానికి విశదపరచటం జర్పాల్సొంటుంది, యిది లోపించెవాపస్తుండమే. కాపిటీవ అస్మదాదుల కుపవాప మసవ్యస్మైంద. యెలాయెనేం విషయం యెడిటర్గార్ని విచారిద్దామనివెళ్లా.

దోవలో విషయమొకటి బుర్రలో మెర్పులాగా మెర్సింది, దాన్నలావుంచేశి యెడిటర్తో అన్నా

"యేమండీ! ప్రపంచమెన్నిభాగాలో విభజించుటాన్కి వీలుంది?

యెడి:-యిదేమంత గొప్పవిషయం! అస్మదాదు లొకటిఅంటే రచయితల్ది. పాఠకుల్ది రెండోది, యింతేగా.

తావుంటని మాట్లాడనల్చుకమర్లా. సరియైన జవాబుయివ్వలేనివారే సంపాదకులుంటే పత్రిక స్థితెలావుంటూందో యూమనాలి. వస్తుంటే బిచ్చగాడెదురయ్యాడు. యేపుట్లలో యేపామందోనివాణ్ణడిగా. వాడన్నాడు.

"యేముందిబాబు! రెండు తెగలేగా వుండి ప్రపంచంలో.వొకటి మేంబిచ్చగాండ్లం, రెండోది మీవంటిదాతలు."

మరింతభ్యాన్నంగా వుందీమాట. మేండాన్లోలేం, దీంట్లో చేరం. రెండవదాన్తో సంబంధమే కలిగించకోలేద్గా. మొదటి దాన్లో చేరినా చిక్కు-లేదు.

వెళ్తూంటేదోవలో దివాన్ బహద్దురుగారి పాథంకవ్వడింది. లోపల్కి-వెళ్లి కొర్దుకంపా. రమ్మనగానే వెళ్లి శ్రీవారికి సందేహం విన్నవించా వారు సెలవిచ్చారు.

"మీవంటివారికి దెల్యలా! యేదో తమాషైవుంటూంది. అయినా విషయాన్ని కప్పిశేయువాన్కి-ది దోచకపోవుటమాశ్చర్యమే! అడిగారుకాబట్టి చెప్పాల్సొంది. నాదృష్టిలో మొత్తం ప్రపంచమంతా రెండు తెగల్లోవుంది. వొకటిమేంఅంటే పాలకులం, రెండోదిమీరుఅంటే పాలితులు.

మాటవర్సకి తగినపరిష్కారం లభించిందని తలూపా, కానీశిరిబుర్రలో పాలనావిచ్చి పూర్తిగావుందని, పాలకులు, పాలితులు, పాలనం తప్ప మరోవొటిలేదని గ్రహించా. మనకొందరికి అదపిచ్చి. ధనపిచ్చి, భూమిపిచ్చి వీటమాదిరే వుంటూంటుంది.

నింట్లో ఏర్తుతూంటే శ్రీమతి........... గారి దర్శనమైంది. మధ్యపరిచయం మాకేర్పడిందే! కొంతకాలంనుంచి వీరు కళోపాసన మొదలెట్టారు. సరియైనసమాధానం కనూందనేతలో వార్నడిగా. "ప్రపంచభాగమా మీరుకోరేది?" అందామె అవునన్నట్టుగా తలూపితే నవ్వుతూ "వొకటి మేం ఫిలంతయారుచేసేవారం, రెండోది మీరు చూసేవారు" అంది.

అవునంటూ తోవదొక్కా-.

నిజాన్కి- ప్రపంచ మతిచిత్రంగా వుంది. దీన్కి-తల.తోక యేమీ లేనట్టే. ప్రతివారి దృష్టికోణంవేరు. దివాన్ బహద్దురు ...... గారి మాటల్లో సత్యముందేమో! అయినా పాలకులకు పాలనముండాల్సిందేనా! అలాలేదే! కిరీటాలు లేని చక్రవర్తులు, రాజ్యాలులేని రాజులు, అధికారంలేని స్వతంత్రు లెందరో యీప్రపంచాన వున్నారుగా.

చివరికిల్లుచేరా. పరేషాన్తో పచారుచేస్తూంటే "అలాయెందుకి పిచ్చెత్తున్నారని" అడ్గింది మాఅవిడనన్ను వున్న సంగతి తెలిపా.

"ఇదివేదాంతమా! భాష్యమా! యేముంది! వొకటి మీరుఅంటే సంపాదించేవారు. రెండోది మేం అంటే తినేవారం" అంది వెంటనే.

"యీపరిష్కా-రం మరి బాపుం"దంటు రూంలోకెళ్లా, మాఅవిడ మాటల్లో రహస్యమేమైనుందాయని విచారిస్తూంటే శిశిరకుమారోమగారి న్యాసావళి" టేబిల్పై కన్పడింది. వరమృతజజారు షత్రికాజనకులు, విషయంచూద్దామనేకాదు వీలుంటే ఆట్టేకాలేద్దామని పుస్తకమెత్తా, "ప్రకాశకులమాట" చదివా. క్రీ.శ, ౧౯౩౭ సంనికి పూర్వపువ్యాసాలివి,అస్మదాదులకీనాటికివి వరప్రసాదములేగా! యెడిటర్లకి, రాజకీయవేత్తలకి పేరు సంపాదించుకోటాన్కి- సాధనాలుగూడ! పండిందిరా పంటని సంకలెగిరేశా. ప్రపంచవిభాగం సులక్షంగా దీన్లోవిడదీయబడుంది. చిక్కి-ందిపండనిచింద్లుదొక్కా-.

విషయపరిష్కా-రంవారిదున్నా వీల్ను ఒట్టిఅంటే కొంతటు, కొంతటుచేశేశి రాశా, నెక్షప్రకారంవొంగరిని మన్లేను. అదింగ్లిషు; యిది తెనుగు. అయినా భేరీమృదంగాల్లో వుండి... భయ మేముందిరా" న్నట్టు కొట్టేశా. మాట దక్కి-ంచా.

౨

అప్పటికే యీ భైరయేండ్లై వుంటుందేమో. వొకరు నియోగిపంతులు, మరొకడు ముట్టరానివాడు, యిద్దరు కలకత్తా వెళ్తున్నారు. దోవలో కల్సారు. స్వభావంగా వొకరికష్టాలొకరికి దెల్పుతూ ప్రయాణం జరుపుతున్నారు.

పువ్వు పుట్టంగానే పరిమళిస్తూంది ఫిరంగి రాజ్యాగంధంతో పుట్టిన నిరుద్యోగావక్కా-వ్వాడే విజృంభణం మొదలైంది. హాహాకార మేఘాలు మానవాకాశాన్ని కప్పేశి అంధకారం చేస్తున్నరోజులవి. ఆదివర కొహోగా కష్టపడినా కాస్తెద కాలేస్కా-వి కన్పునిండాకూడు, కంటినిండా నిద్ర, వొంటినిండా గుడ్డ-(డి సుఖంగావొకరికిచ్చిపుచ్చుకోటాల్లేకబతికిన పల్లెజనం గత్యంతరాల్లేక పొట్ట చేతబట్టి, పస్తాకృగిమంత్రం— అన్నహో రామచంద్రా— జపిస్తూ, పుట్టి పెరిగిన వూళ్ళొదిలేసి నగరాల్కి- తిండోపతండాల్గా బయల్దేరుతుండేవారప్పుడు ప్రజలు.

పీండ్లిద్దరిలాంటి వాయకులని మాటవరుసన తేలింది. కలకత్తా పెద్దపట్నం. రాజధాని నగరం. యెన్నో కర్మాగారాలు, ఫ్యాక్టరీలు కంపెనీలుంటాయి. గవర్నమెంటాఫీసులున్నాయి. అక్కడ కూలి నాలి, నౌకరి చిక్కుతుందని లేదా రైతులి కాయకష్టాల ఫలితాలపై పోగా జీవితాల్గడ్పుతూ ప్రవాహంలాగా డబ్బుఖర్చుజేయు "దాతల" వల్ల భిక్షమైన దొర్కి-తీర్తుందని గంపెడాశతో పల్లెటూరి "అమాయక" "అస్థిపంజరాలు" మోహమంతా కల్లుచేస్కొ-ని చూస్తారు నగరాల్ని. ధన సాంప్రదాయమిచ్చిన సమ్మోహనాస్త్రమిది. పల్లెటూళ్ల సౌభాగ్య నాశనాన్కి-ది అంకురారోర్పణం, కాదు దేశదారిద్ర్యాన్కి- గణపతి పూజ.

సమానోద్దేశంతో సాగుతూవుంది దోవ. మాట్లాడ్తూ వెళ్తుండగా అన్నాడు పంతులు.

వరేఅబ్బీ! నీవంటరానివాడవు. పెద్దవార్కి- సేవజేయుటమే నీధర్మం.నీకెవరూ నౌకరివ్వరు. ఆ రాతే నీకులేదు. నీది దుర్మిడి సంసారం. నీబాగు కెంతో సేపవసరం లా. వింటున్నావుకదూ రాముడూ! నీదరిద్రం నాదర్శనంతో పోయింది. బావుపడే రోజులొచ్చాయి

రాము: బాబు! దేవునొంటోళ్లు మీరు. మీమాటతప్పుతుందా? ఇంట్లో పశిపిల్లలు తిండిలేకమాడ్తూంటే చూడ్లేక పారొచ్చానండీ! నాపశికూనల్ని కాపాడండీ.మీకు పుణ్యమౌతుంది.

పంతు: నీకష్టాలు వింటూంటే గుండె పగ్గిపోతూంది. నిన్ను నీకూనల్ని కాపాట్టమెలాయని ఆలోచిస్తూన్నా. కలకత్తాలో నీకు నౌకరి, కూలి వెంటనే చిక్కు-తుందనటం కల్ల దొర్కే-వరకు యింట్లోవారు మంటికి తయారవుతారు. తెల్సినతర్వాత పూరకుంటం నాకుపాప, మిమ్మల్ని కాపాట్టం నాధర్మం.

రాము: అవునండి, పిల్లల్ని కాపాడినచాలు, మీరుణంవుంచ. తీర్చలేకపోతే ఈచర్మంతో జోడైన కుట్టిపెడ్తబాబు.

పంతు: అయితే వుపాయమొకటుంది. నీవు నాకు నౌకరిగావుండు.తగినంత జీత మిస్తుంటా. దాంతో నీవు నీపిల్లలు బతుకుతారు. కాని చెప్పినపని చెయాల్సొంటుంది. యిష్టమేనా?

రాము: మావంటి దిక్కు-లేనిపశువుల్ని బతికించారంటే దేముడుమీకు మేలేస్తాడు. యేంచేయమన్నా చేసితీర్తా.

మాయోపాయాల్కి-ది మొదటిమెట్టు. ఆనుకున్నంతైంది రథంసాగాలి.గిర్రలుకావుండాలి. పంతులు తన మురికిబట్టల్నిచూచి అసహ్యపడ్డాడు. చచ్చిచెడి శుభ్రంగా వుతుక్కు-న్న రాముణిబట్టల్నిచూచి అప్పుడన్నాడు.

వరే! యెంతైన నీవునౌకరివి. నీ వింత పరిశుభ్రంగావుంటం నాకగౌరవం. అయినా జనులీరహస్యంతెలియక మండిపడ్తారు. ఇంతేగాదు చూట్టంతో నవ్వుతారు. నామట్టుకు నేనూరకున్నా నిన్నుజూచి నవ్వితే మాత్రం నేనూరుకో-లేను. అందుకని బట్టలుమార్చుకోటం యిద్దరికిమేలు. యేమంటావు? నిజమా? అబద్ధమా?

రాముడేమన్లా. పుట్టుకతో ముట్టరానివాడైనాగుణాల్లో,బుద్ధిలో పెద్దవారికేంతీసిపోయేవాడుగాడు. ప్రపంచచిహ్నాలు, అట్టహాసాలు మాయోపాయాలుబాగా తెలిసినవాడే. తన్నుచూచినవ్వితే పంతులోర్వలేడనుమాట గ్రహించి వెంటనే తనబట్టల్ని వారికిచ్చి వారి మురిక్కు-గుడ్డలు కట్టుకొన్నాడు.

3

యెలాయితేనేం చచ్చిచెడి యిద్దరు కలకత్తాచేరారు, వుండటాన్కి- గదొక్కటి అద్దెకు కుదిర్చి "రాముడూ! వరంకేమైనడబ్బుందా"? యని అడగ్గానే "బాబు! దోవలో పదిరోజ్లు కష్టపడిపస్తుండి నిల్వజేసిన రెండురూపాయలు మాత్ర మున్నాయ"ని నిర్మోహమాటంగా చెప్పేశాడు.

పంతు: యేమీ, యిటీ, మనకవసరమైనవస్తువ్లు కావల్సొంటాయిగదూ. పట్టుకరావాలి. యింటికద్దెయివ్వాలి.

రాముడుమాట్లాడక వున్నకాస్త సంతోషంతో యిచ్చేశాడు. యిది వాని డ్యూటీగా. యేమంటాడు? చివర కిల్లుంటాన్కి- యోగ్యంగామారింది- బజారుకెళ్లి బియ్యం.పప్పు వుప్పు మొదలైనవి తెచ్చాడు వొకరూపాయి అద్దెకిందపోయినా రెండవదానిపుణ్యాన తినుబండారం యిల్లుచేరింది. పంతులుప్రాణాలు నిల్చాయి-

[౧౦ వ పేజీ చూడుడు]



సాంఘిక కథలు రావాలి

పురాణ గాథలతో ప్రయోజనంలేదు

ఫిలిం కేవలం వినోదం, ద్రవ్యార్జనలకే గాక, సంఘమందలి లోపములను సవరించి నీతి బోధించునవిగా నుంటేనే సార్థక మౌతాయి. సంస్కారానికే మాత్రం సాయపడని చో వెచ్చింపబడు లక్షలాదిధనం, సముద్రమున గలిసిన చక్కెరే.

హిందీఫిలింలు, యేవిధంగా, సంస్కారప్రచారం జేయుచున్నవో చూడండీ "చండీ" దాస్ లోని, హరిజన దేవాలయప్రవేశ సమస్య. "ధర్మాత్మ" లోని అస్పృశ్యతా నివారణ "టెంపిల్ బెల్సు" లోని, దొంగగురువులదుండగాలు, "అమృతమంథన్" లోని, స్వార్థమంత్రులకుతంత్రాలు, "షాహేహింద్" లోని, హిందూ స్త్రీల పాతివ్రత్యం, ధైర్యసాహసాలేగాక, యెన్నో అంశాలను ప్రజలకండ్లకు గట్టినట్లు చూపెట్టి, అంధకారము నుండి: మూఢవిశ్వాసము నుండి మరల్చుచు, దేశసేవ, జాతిసేవ సంఘ సేవకు ప్రోత్సహించు చున్నాయి.

ఆంధ్రఫిలిం లింకను బాల్యావస్థ దాటలా! సాంఘిక కథలకైనా తయారుకాలా! ఆ భావమే ఆంధ్రుల్లో లేదు. ఫిలింలే గాదు, రికార్డుల్లో కూడ ప్రచారమే వుందీ. మహమ్మదీయుల ది మరీ ప్రశంసనీయం.

మన కెప్పుడో స్వాతంత్ర్యం అదిశాలు. మనము వెనుకటా లోబడిపోతున్నాం:

మా యిబ్బందులు

హైద్రాబాదునుండి మహబూబ్ నగరుకుపోవు బస్సులో నేను గూడా ప్రయాణము చేయుచుంటిని. సాయంకాలము 8 గంటలకు బస్సు మనపురము పెండ్యాలమధ్యపోవుచుండెను. ఒక ప్రయాణీకుడు ముప్పావలా ఇచ్చి టికటు కొనవలెం చెనుగాని (అంజనేయులట) ఆబస్సు కండక్టరు అతికోపముతో "పైసేకోఁగిన్నా రూపాయాలాఫ్" అనెను-రూపాయిలేనందున తనటిక్కెట్టుకుసరిపోవు పైసలున్నను వాడు చీకట్లో నినడిదారిని దిగిపోవలసివచ్చెను.-

అదేరోజు రఘునాథపల్లినుండి ఘనపురము పెండ్యాలస్టేషను మాస్టరులు ప్రయాణము చేసిరి-వారుటిక్కట్టుకొనలేదు- కండక్టరుగారు దిగిపోయిన ప్రయాణీకుల టిక్కట్లు వారికిచ్చి స్థానమునకు చేరిపోవునప్పుడు వాపసుతీసుకొని వారికందిచ్చెను-ఇట్లు కండక్టర్ ప్రేమవల్ల

యింకా పురాణగాథల్లో ప్రొద్దుబుచ్చిన ప్రయోజనంలేదు. తెలుగుఫిలింలలో సాంఘిక కథలురావాలి; దీన్తోడల్బు రాదేవాయను సందియ మక్కరలేదు. ఆకర్షణీయంగా, యింపుగా వుంటే యెన్నో రెట్లధికంగా సంపాదిస్తవి.

ఇదివరకు తయారైన తెలుగుఫిలింలలో చెప్పకోదగింది, చూడదగింది, చూపించదగింది యేదీ లేదనవచ్చు...

[illegible]

...ర్వాదు చేసే పుల్లయ్యగా హెచ్చో...[illegible] ...విషయమై... ...చేపట్టేటి జాతిస్థగలవారు ...లరాయించి ఫిలిం... ...ఫలిస్తుంది:

ఉచితముగా వాదనాకిస్థానములో చేయగలిగిరి.

మెలుగుపోవు బస్సులను మెలుగునుండి వచ్చు కట్టుబండ్లబాధకలదు- మనకండక్టర్లు వారల దుర్భాషలాడుదురు. ఒక్కొక్కప్పుడు "బండీఖోర్ బండిఖోర్" అని మెత్తగ మోదుదురు-

ఈయిమధ్యనాడు ...నం ...తేదులలో ఆసిఫాబాదునుండి మంచిర్యాల-నిర్మలద్వారా ఆదిలాబాదుపోవు బస్సులలో ప్రయాణము చేసితిని. ఒక ప్రయాణీకుడు మూత్రమునకుపోవుటను బండిఆపుమనెను- కండక్టరు మంచిర్యాల లోపోదుగాని యూరొన్నమని బెదరించెను- ఇట్టి స్థితియే మంచిర్యాలనుండి నిర్మలకుపోవు మార్గములో ఒక ప్రయాణీకునకు కలిగెను- వాడును మెందటిబానియున్నేపోంచెను-మంచిర్యాలనుండి నిర్మలదారామైళ్లు మంచిర్యాలనుంచి ఆసిఫాబాదరం మైళ్లు-ఇంతదూర ప్రయాణములో ఏదటను గంగనిమిషములు ప్రయాణీకులు దేహబాధ తీర్చుకొనుట బస్సునిలుపదు - ఒక ప్రయాణీకునకొఱకైనను కండక్టరకు దయలేదు- నిర్మలనుండి ఆదిలాబాదకు పోవు మార్గములో నొక ప్రయాణీకుడు తన వెంబట నున్న వృద్ధస్త్రీతో బస్సు నెక్కబోయెను. బస్సువాడు గడుగుబుముందుకు పోయి ఆగెను-వాడు బస్సుకడచేరెనుగాని నుముసలి కండక్టర్ తలచిన ట్లు కనుకప్పపాటులో సామానుగులు నడచి బస్సుకడచేరనందున "చలో జావ్" అంటూ బస్సుపరుగెత్తెను-అడవిలో ఎవరివలనైనవచ్చితో నాకబస్సుదొరకదు

ఆకండక్టరే హ్యాండ్ బ్యాగ్ తో నెక్కిన ఒక ప్రయాణీకుణ్ణి 3 పైసలివ్వనిచో వాడు బాధించి "ఇది హ్యాండ్ బ్యాగ్ గదా నేనె తెచ్చు కొంటి నీకెందుకుకూలీ" యన నిస టిక్కట్టు ఇవ్వను దిగిపొమ్మని కూలీకివహించునుగా కండక్టరెను- ప్రయాణీకుడు ...పైసలిచ్చెను-

ఇట్లు

ఒక ప్రయాణీకుడు-

[బస్సు ప్రయాణమునందు ప్రజలకుగలుగుచున్న యిబ్బందులు వివరముగా తెలిపిన ప్రకటింపబడుచుండును- గో-ప-సం]

తెలంగాణా వార్తలు

నిడికొండ

(ఒక విలేఖరి)

౪-౧౦-౪౬

ఇదిజన గామతాలూకాలోని గ్రామము. ఇచటిజనసంఖ్య ౧౪౫౫ గ్రామమునందొక పాఠశాలగలదు. గ్రామమునందు నీటివసతి చక్కగానున్నను పారిశుధ్యముమాత్రము సున్న లేదు. వ్యవసాయము గ్రామజనులముఖ్యవృత్తి.

అధికారులరాక

గ్రామమందు పారిశుధ్యమునకు తగుయేర్పాటులు గావించుటకు తాలూకాధికారులందరు దయచేసి ప్రదేశమునుతిరిగిచూచిరి. సహకార సంఘోపాధ్యక్షులు ప్రజల ఆరోగ్యముగురించి చక్కగ బోధించిరి. పాఠశాలను సద్యోగులజూచి తగుభవనముకట్టించుటకు తమయభిప్రాయములదెలిబుచ్చిరి. గ్రామమందలి చావడి శిథిలస్థితియందుండుటచే వెంటనే దానిని మరమ్మతుచేయించుట ముఖ్యమని తెలిపినటుల దెలియుచున్నది.

నగరమా?

పూర్వమిదియొక గొప్పనగరముగా నుండినటుల కొన్ని చిహ్నములింకను గలవు. గ్రామమందనేక దేవాలయములున్నను వీధివీధులందంజనేయాలయములు విరివిగాగలవు. కుమ్మరి వీధియందలి త్రిమూర్తులాలయము—బ్రహ్మవిష్ణు, మహేశ్వరుడు-నందలిస్తంభములు, చెక్కడములు బహురమ్యముగాగలవు. మతశాఖవారు వీని ప్రతిబింబములతోబాటు అచ్చటచ్చటగల శాసనములప్రతులను సహితము తీసుకవెళ్లిరి. ఆ శాసనము, శిలనుబట్టిచూడ యిదికాకతీయుల నిర్మాణమైనటుల యనుమానము కలుగుచున్నది. అచ్చటచ్చటపడిపోయి మూల్గుచున్నమంటపములావాటి పవిత్రతను మాపుటయేగాక తమదుస్థితిపై దుఃఖించుచున్నవి.

నందగిరికోట

(ఒక విలేఖరి)

ఆదర్శమగు వితంతూద్వాహము

మా గ్రామమందలి నృసింహస్వామిఆలయములో గతమాసమున వెలమకుటుంబమునందొక ఆదర్శమగువితంతూద్వాహ మతివైభవముగా జరిగినది- వధువు ఆయితపల్లి చిన్నరాజేశ్వరరావుగారి పెంపుడుకూతురగు రాధాబాయి- వరుడు కందికొండ గ్రామవాసియగు చీటిహనుమంతరావుగారిసోదరులగు చీటి శ్రీనివాసరావు గారు- ఉభయులు నవయువకులు-బ్ర॥ శ్రీ నరహరిశాస్త్రి, వెలగందల రామశాస్త్రుల పౌరోహిత్యమువలన పశాస్త్రీయముగా వివాహము నెరవేరినది- ఈవివాహమున కేపదిమందో గాక కరీంనగరంతాలూకాయందలి పలువురుపడిగలవకీళ్లు, జమీందారుల నేకులు దయచేసి ప్రజలయందు నూతనోత్సాహముకలుగజేసిరి- మా మవారలకందరికిది ప్రథమవివాహముమాదిరిగనే శోభించుచుండెను-

పిల్లలమర్రి

శుద్ధి సంస్కారము

నల్లగొండజిల్లా సూర్యాపేటతాలూకాలోని పిల్లలమర్రి గ్రామములో కొంతకాలమునుండి క్రమముగాజరుగుచున్న శేస్లాంమత ప్రచారఫలితముగా ౯౨ మంది హరిజనులు మహమ్మదీయమతమవలంబించిరి. తిరుగావారిని గ్రామస్థులు సభచేసి శుద్ధిసంస్కారముతో హిందువులనుగామార్చిరి.

[వివరములు చాలాకలవు.సత్యా సత్యములు తెలియవందున ప్రకటింపబడలేదు.

గో.సం]

బాదేపల్లి

వేదపాఠశాల స్థాపన

మాగ్రామమందలి శ్రీభాగ్యేశ్వరస్వామి దేవాలయమందు [శ్రీ వేదశాస్త్రాభివర్ధిని] అను సంస్కృతపాఠశాలను వర్తమాన శ్రీఈశ్వర వత్సర జ్యేష్ఠబహుళద్వితీయా సరియగు [౨౫-౬-౧౯౩౭] సంవత్సరమున ప్రారంభించి చింతలపల్లి రామస్వామిశాస్త్రిగారిచే బడినది. ఈపాఠశాలయందు విద్యార్థులకు అన్నము పెట్టుచు, ఋగ్వేదము, వ్యాకరణము బోధించె ర్కము,సాహిత్య, విద్యయుగలుపబడు తేసేవా సామాన్యముగా ప్రవేశించువిద్యార్థులు ... దాసత్రయమును జదివియుండవలయును, లేని తీరుక సంస్కృతమున సమానజ్ఞానమైన కలిగియుండుటమంచిది, కావున సంస్కృతభాషాభిమానముగల విద్యార్థులుత్వరపడుట శ్రేయస్కరము.

ఇట్లు
ప్రకాశకులు.

వైశ్యవితంతు వివాహము

[ఒక విలేఖరి]

తిరుమలగిరిబజారు

తే ౧-౭-౩౭ సాయంత్రం ౬-౫౦-లకు ఆర్యవైశ్యయువజనసంఘ యాజమాన్యమున, సంఘాధ్యక్షులగు శ్రీయుత మంచికంటివీరయ్యగుప్తగారిమేడపై వైశ్యవితంతువివాహము వేదోక్తముగా జయప్రదముగాజరిగినది-శ్రీమాన్ పండిత అదిపూడిసోమనాథరావు పంతులుగారు పౌరోహిత్యమువహించిరి- హైద్రాబాదు శికింద్రాబాదు తిరుమలగిరిబజారునుండి రెండువందలకుపైగా స్త్రీ, పురుషులువచ్చి వివాహములో పాల్గొనిరి- పెండ్లికూతురు, శ్రీమతి చీకోటి కమలాదేవి గారు,[ఉప్పరిపల్లె]వయస్సు ౧౪ సం॥లు. పెండ్లికుమారుడు, శ్రీయుతఅపలనారాయణగారు[తిప్పాపురం]వయస్సు ౨౫ సం॥లు శ్రీ॥ప॥అ॥సోమనాథరావు పంతులు గారును, శ్రీయుత శ్యామారావు గారును, శ్రీయుతలాభిశెట్టి లింగన్నగుప్త[సూర్యాపేట]గారును, శ్రీయుత ఆముల రాజయ్యగుప్త గారును, వితంతువివాహము గురించి ప్రబోధకరము గాఉపన్యసించిరి- ఉపాహారవిందుతో సంస్కారము సమాప్తమయ్యెను-

విశేషము

ఈపూరిలో జరుగుచున్న బాల్య వివాహము కొరకువచ్చిన పల్లెటూరి వైశ్యులు పాతికమంది. ఈ వివాహములో విందులోపాల్గొని వుపన్యాసములను శ్రద్ధతోవిని, మిగులసంతసించిరి-

సదాశివపేట

(ఒక విలేఖరి)

ఈగ్రామము మెదకుజిల్లాకు వర్తకకేంద్రము పట్నమునకు ౪౦ మైళ్ల దూరమందున్నది.మెదకు జిల్లాలోనిది. సుమారు ౧౫౦౦ హిందువులఇండ్లు ౩౦౦ మహమ్మదీయులయిండ్లుగలవు..౨౦౦ మందివరకు కిరస్తానీమతము స్వీకరించిన హరిజనులు మిస్టరు స్టీవనుపాదిరీగారుగలరు. నాలుగైదువీధిబడులు ఒక్కమిడిల్ స్కూలు మాత్రమున్నది. తగినంతవిద్యార్థుల సంఖ్యలేనందున గౌవర్నమెంటువారు మిడిల్ స్కూలును ప్రయిమరీస్కూలుగామార్చుటకు ఆలోచనచేయుచున్నట్లు చెప్పుకొనుచున్నారు. గ్రామమున వర్తకము సామాన్యవృత్తి. ప్రతిబుధవారము సంతజరుగును.ఎడ్లుసంతయందు విరివిగాఅమ్మబడుచుండును.మూఢాచారములయందు నమ్మకము గలవారు మెండు-జనసామాన్యమునకు వర్తకమువంటుగ లక్షద్ధాభరులు తమపిల్లలకువిద్యగరపించుటయందు లేకుండుటశోచనీయము- గౌవర్నమెంటువారి ఆర్థికసహాయముబొంది నడపబడుచున్న ఒకహిందూబాలికాపాఠశాల మరియు మహమ్మదీయపాఠశాలగలదు- నీటికుళ్లాయిలు విద్యుచ్ఛక్తి దీపములులేవు- ప్రయాణీకులు అగుటకై నాలుగుధర్మశాలలుగలవు- గ్రామములో నిషాహుకారులలో శ్రీయుత బచ్చురామన్నగారుముఖ్యులు- ... మానందు పలుకుబడికల ... యువకులలో ... శివలింగప్ప గారున ... రుడు,ఆంధ్ర ... వారు. ప్రజ ... కొన్ని మూ ... కోర్పుల ... ములో ప పూజ. ... కొంతమంది సమ ... రు- మాట్ల ... గ్రామము ... బడిగలవారు ... పురోభివృ ... దికి పా ... పటేలువ ... ల్లప్పగారు ... అందరి భక్తివి శ్వాసములకుపాత్రులు- ... వారికిసాత్వికపూజ నేలరిపింపచేయు గౌరవము బొందుకుర చాలమంది ఆశించుచున్నారు- హైద్రాబాదునుండి శ్రీజీవరక్షాజ్ఞాన ప్రచారకమండలివారు ౩-౭-౩౭నాడు పగలు పన్నెండుగంటలకు సదాశివపేటవచ్చి సాత్వికపూజగురించి తగురీతిగా భజనతో ప్రజలయందు ప్రబోధము కలిగించిరి-

మాచందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

నో:— చందానంబరు తమకుపంపుపత్రిక పైన వుండును.

సంస్థాన వార్తలు

ట్రావన్కూరు

(స్వకీయవిలేఖరి)

ఆదాయవ్యయ పట్టికలో ౨౬ లక్షల నిలువ

ప్రజాభ్యుదయమునకు నూతన స్కీములు

ఈసంవత్సర (౧౧౧౩ మలబారుసం॥) మన గా క్రీ॥౧౯౩౭-౩౮ సంవత్సరపు ఆదాయవ్యయ పట్టికయందు సంస్థానపు వ్యయములుపోను ౨౬లక్షల నిలువగలుగునని అంచనా చేయబడినది. గతసంవత్సరముమాదిరి వ్యయము లేగాక యీసం॥ నిర్ణయించిన స్కీముల వ్యయము పూర్తిగాబడి యింతనిలువయేర్పడినది. క్రొత్త స్కీములలో విశ్వవిద్యాలయము, అప్పు పరిష్కారశాఖ, రహస్యవ్యాపార నిరోధ ప్రయత్నములు, అంత్యజుల అభివృద్ధి విషయములు ముఖ్యములు.

క్రొత్తసుంకములు లేవు

ఈసంవత్సరమూదాయ మభివృద్ధిపరచుట కై ట్టి నూతనసుంకములు కలిగింపబడవు. బడ్జెటునందు మూలధనపు స్కీములకై సుమారు ౯౮ లక్షల మొత్తవ్యయమునకువీలుంచబడినది. అనగా హాలీవాల్ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీముకు ౩౭లక్షలు, త్రివేంద్రం మురికికాలువలకు--Drainage--౭౪ లక్షలు, పరిసరనగరములందలి నీటివసతులకు ౪లక్షలు, ట్రంక్ టెలిఫోను నిస్తంత్రశాఖలకు ౨లక్షలు, నాయపు ఫ్యాక్టరీకి ౨లక్షలు, కొచ్చిన్ రేవుకార్యములకు సుమారు౧౨లక్షల రూప్యములు అప్పు వీలు సహితముంచబడినది.

వర్తమానసం॥పు సంఖ్యలవలన సుమారు ౧౧౪లక్షల నిలువ విశదమగుచున్నది.

విశ్వవిద్యాలయ భవనములకు రెండులక్షల రూప్యములు

ఉద్యోగ తేదీన దివాన్ సర్. సి.రామస్వామి అయ్యర్ గారియాధ్యక్షత క్రింద శాసనసభసమావేశము జరిగినది. స్థాపింపబడనున్న విశ్వవిద్యాలయమునకు లక్ష, తత్సంబంధపు స్కీముల వ్యయమునకు ౭౧౨౨౨రూప్యములు సభయందంగీకరింపబడినవి. విశ్వవిద్యాలయ స్కీమనతికాలములో సభయందు ప్రవేశపెట్టబడనున్నదని దివాన్ గారు సభ్యులకెరిగించిరి.

కొచ్చిన్

కొన్ని దేవళములలోనికి హరిజనుల రానిచ్చుట

(స్వకీయవిలేఖరి)

కొచ్చినుసంస్థానములోని తిరుచూరు నివాసి శ్రీపరమేశ్వరభారతికలుగారు తమఅధికారమందున్న దేవళములన్నిటిలోని హిందువులైన వారు ప్రతివారును ఎట్టిభేదము లేకుండ పోయి సేవించుటకు అనుమతిని ప్రకటించుచు తిరువాన్కూరుమహారాజాగారి అజ్ఞనుశ్లాఘించిరి. సంఘక్షేమమునకనుసరించి ఆచారములనుమార్చుట మహారాజధర్మమని శాస్త్రములే అంగీకరించుచున్నవనిరి.

మైసూరు సంస్థానములో గ్రామ పంచాయతీలు

[ఒక విలేఖరి]

మైసూరుసంస్థానమందు తాగదూరు ఖద్దరు ఉత్పత్తికిని, గ్రామోద్ధరణ కార్యములకును కేంద్రము. ఇక్కడి గృహ పరిశ్రమలను సామాన్యముగ సంస్థానమందంతటను గృహపరిశ్రమలను ప్రోత్సహించుపనిని గ్రామ పంచాయతీలకు అప్పగించవలసినదని మైసూరు కాంగ్రెసుసంస్థలో గొప్పపలుకుబడిగలవారలతరపున కొందరు రాయబారులుగ, ౯ జూలై నాటిమధ్యాహ్నము మైసూరు ప్రభుత్వమునందలి రెండవమంత్రిలో విన్నవించుకొనిరి. మంత్రి త్వరలోనే అనుకూలముగుత్తరువు లీయబడునని సమాధానపరచి పంపెను.

కాంగ్రెసు, ముస్లింలీగు బలముల పరీక్ష

ఝాన్సీ ముస్లిం నియోజకస్థానపు ఎన్నిక

పండితనెహ్రూపై రాళ్లురువ్వుట

౧౨-౭-౧౯౩౭

సంయుక్తప్రాంత రాష్ట్రీయ శాసనసభలకు ముస్లింనియోజకస్థానపు యెన్నికవిషయములో కాంగ్రెసు, ముస్లింలీగు తీవ్రముగా ప్రయత్నించుచున్నవి. నాయకులు వోటర్లనుతగురీతిగా ప్రేరేపించుచున్నారు.

శ్రీ జవాహర్లాలు నెహ్రూగారు డా. మహమ్మదుగారితోకలిసి నియోజకవర్గమందంతటను ప్రజలనుద్బోధించుచు పర్యటనమొనర్చుచున్నారు.

వోటర్లబహిరంగసభయందు నెహ్రూగారు లీగుపుట్టుపూర్వోత్తరములు విశదపరచుచు దీనియాదర్శములతో నేకీభవించక సభ్యులెట్లు కాంగ్రెసునందు చేరుచున్నది విశదపరచిరి.

ఒకవేపు కాంగ్రెసు దేశస్వాతంత్ర్యమునకు, దేశదారిద్ర్యము నిరుద్యోగము అంతమొందింపజేయుటకు తగుసాధనములు, మార్గములకై ప్రయత్నించుచుండ లీగుకేవలము ప్రభుత్వమునకు ప్రార్థనలంపుచు మహమ్మదీయులకుద్యోగములు ప్రసాదింపజేయుటలోనే యీ౩౦ సం॥లనుండి సంతసించుచున్నదనియు దెలుపుచు లీగుకే బలమధికారులుగలిగిన సంస్థయేగాని సైనికులు నామమాత్రముగనైన లేదనిరి.

డా. మహమ్మదుగారు విషయమునుబలపరచుచు షేర్వానిగారి యభ్యర్థిత్వము సఫలవంతమొనర్చవలయునని సద్బోధించిరి.

రాళ్లురువ్వుట

౧౩-౭-౩౭

మనిలాలుపాండ్యె, (శాసన సభాసభ్యులు) గారితో పండిత జవహరులాలు నెహ్రూగారు వోటర్లసభయందుపన్యసించుటకు మోటారులోవెళ్లుచుండ కొందరుదుండగీయులు మోటారుపై రాళ్లురువ్వ అద్దములుపగులుటయేగాక నెహ్రూగారి నొసటికిదాకి గాయమైనటుల దెలియుచున్నది.

గోలకొండ పత్రిక

ఈశ్వరనామ సం॥ ర ఆషాఢ శు॥ ౮

గురువారము

స్వాత్ సంస్థానముయొక్క ఆదర్శము

భారత దేశముయొక్క సరిహద్దు ప్రాంతముందు స్వాత్ సంస్థానమను నొక చిన్న సంస్థానమున్నది. దానికి తోపుల గౌరవము లేదు. వైశాల్యము ౧౫౦౦ చదరపుమైళ్ళు, జనసంఖ్య ౨౧౬౦౦౦. ఈసంస్థానములో చిరకాలమునుండి ఫార్సీభాష ప్రభుత్వ కార్యాలయములందు వ్యవహారములందు వాడబడుచుండెను. కాని అక్కడ విశేషముగానుండు పఠానుల ఒత్తిడిచే, ఇకమీదట ప్రభుత్వ కార్యాలయములందు, అందును ముఖ్యముగా న్యాయస్థాన వ్యవహారములందు పఠానుల మాతృభాషనే వాడుకభాషగా అమలుపరచుటకు నిశ్చయింపబడినట్లు, దీనికి సంస్థానప్రజలనేకులు సంతసము ప్రకటించినట్లు అసోసియేటెడుప్రెస్సువార్త ఒకటి తెలుపుచున్నది.


అంతచిన్నసంస్థానము ప్రజలకు అతి ముఖ్యమైన విషయమున ఇతర సంస్థానములకుమార్గదర్శియగుటకుభావహము. మనరాష్ట్రములో ఈవిషయమై ౧౦-౧౨ ఏండ్లనుండికూడ ప్రజలు ఆధమపక్షము న్యాయస్థానములందు బ్రిటిషిండియా వలె దేశభాషలలో "న్యాయ" వ్యవహారములు జరుపుటకు ఏర్పాటు చేయుటకై కోరుచున్నారు. ప్రస్తుతము శాసనములు ప్రసాదించినంతవరకైనను దేశభాషలలో న్యాయస్థాన వ్యవహారములను జరిపించు నేర్పాట్లు లేవనవచ్చును. రిజిస్ట్రేషన్ కొఱకు పత్రములను మాతృభాషలో వ్రాసి ఇచ్చుటకు ఆక్షేపణము లేమియు తెలుపబడకున్నను, మాతృభాషలో పత్రములను రిజిస్టర్ చేయుటలేదని వినుచున్నాము, దివానీసంబంధ వ్యవహారములలో సాక్షుల వాఙ్మూలములు ఫౌజ్దారీ సంబంధములగు వ్యవహారములలో ఫిర్యాదుల, సాక్షుల వాఙ్మూలములును వారివారి మాతృభాషలలో గైకొను ఏర్పాటుకు శాసన మభ్యంతరము పెట్టకున్నను, అది అమలులో అంతగా కానరాదు.

ఇటీవలజరిగిన ప్రథమకర్ణాటకమహారాష్ట్రపరిషత్తులందు న్యాయస్థానముల వ్యవహారములు మాతృభాషలలోనే ప్రజలు తమకార్యములను నెరవేర్చుకొను సౌకర్యము నొసగుటకై ప్రభుత్వము వారిని కోరు తీర్మానములు ఆమోదింప బడినవి. ఆంధ్రమహాసభవారు మొదటినుండియు దీనికై అడుగుచునే యున్నారు. మన తోడిసంస్థానములు, బ్రిటిషు ఇండియా రాష్ట్రములు ప్రజలకు సౌకర్యము కలిగించుచున్నవి. ఇట్లు మనప్రజలకోరికలీడేరుటకు ముందెన్ని సంవత్సరములు ముందుకు నడువవలసి యున్నవో!

న్యాయస్థానములవద్ద తమవద్దకు వచ్చు వ్యక్తులతో సంబంధించినది. అట్టి విషయములో ఆవ్యక్తుల సౌకర్యమును ప్రధానముగ నెంచకుండుట యుక్తముకాదు. కనుకనే బ్రిటిషిండియాలో ప్రజలకు మాతృభాషలో క్రింది న్యాయస్థానముల వ్యవహారములు నడిపించుటకు అవకాశ మీయబడి అమలు జరుగుచున్నది. మన రాష్ట్రములో కొంతవరకైనను న్యాయస్థాన వ్యవహారములందు మాతృభాషల స్థానము శాసనాక్షరముల వరకైనను గలదను సంగతి పలువురికి తెలియనే తెలియదు. దీనివలన వారలకు కలుగుచున్న కష్టము ఒక నిష్పాక్షిక కమిటీచేగాని, రిహాన్యపరిశోధకులచే గాని విచారింపజేసిన తెలియగలదు. ప్రభుత్వము వారు, ఇకనైనను సాధ్యమైనంత త్వరలో ఈవిషయమునందు ప్రజలకోరికలను అమలులో తీర్చుదురని ఆశించుచున్నాము.

ప్రభుత్వ కార్యాలయములలో అక్రమములు.

లాహోరుహైకోర్టుప్రధానన్యాయమూర్తులు న్యాయస్థానములలో ప్రజలకు లంచగొండి ఉద్యోగస్థులమూలమున అన్యాయములు అక్రమములు జరుగకుండుటకు కంకణము గట్టుకొని చేయుచున్న సేవ నిరుపమానము. చిరకాలము అక్రమములుచేసి ప్రజలను పీడించుటకు అలవాటుపడియున్న ఉద్యోగులను సన్మార్గమున బెట్టుటకై పూనుకొనుట సామాన్య సాహసము గాజాలదు. గత నెలలో ఆ న్యాయమూర్తిగారు ఇద్దరు హైకోర్టు గుమాస్తాలను తొలగించి, ఒకరిగ్రేడు తగ్గించి, ఇష్లే రిసీవర్లనిద్దరిని కొద్దికాలమువరకు ఉద్యోగములనుండి తొలగించి వారలపై నేరమారోపించి పోలీసులకు అప్పగింపరట. ఇంతేగాక ఇట్టి అక్రమసంబంధపు మొఱలను విచారించుటకు ఒక క్రొత్త శాఖను ఏర్పరచినటుల ప్రజలకు తెలియబరచి, అక్రమములను తొలగించుటలో అందరు



తమకు తోడ్పడవలసినదని కోరుచున్నారు.

నిజముగా ప్రతి శాఖయందును ఇట్టి న్యాయమూర్తులుండుచో ప్రభుత్వమువారికిబహిరంగసభలను నిషేధించు శాసనములుగాని, పత్రికల స్వాతంత్ర్యమునకు లేనిపోని హద్దులను బెట్టుప్రత్యేకశాసనములుగాని అవసరమేయుండవు. యోచించి చూచిన, ప్రజలకు తీవ్రమైన అసంతృప్తియున్నపుడే ప్రభుత్వమువారు రాజద్రోహమువంటి నేరములు అరాజక విప్లవములు జరుగునని గాని భయపడవలసియుండును.

హిందూ మహమ్మదీయైక్యత

హిందూ మహమ్మదీయులందలి మనస్పర్థలు, వైషమ్యవిభేదములంతమొందించి, వీరియందు స్నేహభావములు పెంపొంది సమిష్టిత్వమేర్పరచుటకై దుగురు నవాబుబహద్దరు యార్జంగ్ బహద్దరు, మీరక్బరలీఖాన్ కాశీనాథరావుగారు. హనుమంతరావుగారు సభ్యులుగల సంఘమొకటి స్థాపింపబడినది. అవసరసమయమునందీసంఖ్య హెచ్చించుటకీసంఘమునకధికారముగలదు.

వర్తమానస్థితియందు దేశాభ్యుదయమునకైకమత్యముతో ప్రయత్నించుట. నేటిసమస్య లభ్యసించుటయే దీని ప్రధానోద్దేశములు.

మహమ్మదు సిద్దీఖీగారు దీనికి కార్యదర్శులు.

నిందితుని విడుదల

ఇంజనీయరింగు కళాశాలయందలి ధవాపహార అభియోగము విచారణార్థ మున్నతన్యాయస్థానమునుండి ఫవుజ్దారీకిపంపబడెను. ౧౫ వేలరూప్యముల అభియోగమునుండి ఒకర్కుకుల్లాను విడుదలచేసిరి. ౨౫ వేల అభియోగము విచారింపబడుచున్నది.

చిత్రకారునిరాక

ప్రఖ్యాతిగాంచిన అడయారుచిత్రకారులగు మాధవమినన్ గారి చ్ఛటికి కొన్నిదినములకై వచ్చియున్నారు.

యూరోపియన్ అధికారుల నియామకము

విశ్వవిద్యాలయమువందొకయూరోపియన్ ప్రొఫెసర్ ఫాస్సెలకుగా నియమింపబడనున్నారని రూఢిగా తెలియుచున్నది. వీరేగాక ప్రభుత్వమందలి మరికొన్ని శాఖలపై కొందరూరోపియనులు నియమింపబడనున్నటుల తెలియుచున్నది.

రాయబారము

కలీమొద్దీన్ అన్సారిగారిచే వ్యాయవాదుల సంఘమునం దుపపాదింపబడిన విషయము అనగా ఉన్నతన్యాయస్థానమునుండి మిర్జాయార్జంగుబహద్దర్, రాజాబహద్దరుబిశ్వేశ్వరనాథ్ గారుద్యోగ కాలానంతరము విరమించుకొనిన పిదప అక్బరార్జంగు గారున్నత న్యాయస్థానమునుండి పోయిన చాలా నష్టమువాటిల్లును. కొబట్టి వారిఉద్యోగకాలము హెచ్చింపజేయుటకు ప్రయత్నించుటత్యవసరమను వది చర్చింపబడినది.

ఇది సఫలవంతమొనర్చుటకొక బహిరంగసభ జరుపుటయేగాక ప్రభుత్వాధ్యక్షుల, న్యాయశాఖామంత్రులదృష్టి ప్రసరింప జేయుటకొక రాయబారవర్గమేర్పరచుటకు నిశ్చయింపబడినది

విద్యామహాసభ

ఆల్ సేంట్సు హైస్కూలునందు జరుగుచున్న విద్యాశాఖయందలి అధికారుల మహాసభను మెహిదీయార్జంగుబహద్దరుగారు ప్రారంభించుచు "పరస్పర గాఢ్యమునకిట్టి సమావేశము లత్యవసరములు. ముందు మీరవలంబింపనున్న మార్గములు, పద్ధతు లాదర్శనీయములుగానుండవలెను. ప్రతిసంవత్సరమిట్టిసభ యావశ్యకతకలిగింతుకని విశ్వసించుచున్నా" నని నుడివిరి.

సివిల్ సర్వీసు ఫలితములు

గత మే మాసమునందు జరిగినపరీక్షలో చేరిన ౫ గురుఅభ్యర్థులుత్తీర్ణులగుటచే పరీక్షయందుగడించినగమార్కులు మొదలగువానిని యనుకరించి క్రిందివిధముగా నిర్ణయింపబడిరి.

౧. సయ్యదుమహాజిషుహుసన్	ఫెనాన్సు
౨. మీర్ ఖుద్రతలీ	అదాలతు
౩. మ. జమీరొద్దీన్ సిద్దీఖీ	మాల్గుజారి
౪. స. సికిందరలీ	అదాలతు
౫. స. హసన్ జైదీ	జిల్లాపోలీసు

కమేటీవారు సర్ జార్జికేయిన్ వాకర్ సువర్ణపతకము ఖుద్రతలీగారికి, సర్ హైదరీ సువర్ణపతకము నవాజిషు హుసన్ రజవీగారికొసగుటకు దేర్చినటుల ప్రచురణశాఖవారు దెలుపుచున్నారు.

విడుదల

బలాత్కారవ్యభిచారనేరముక్రింద శిక్షగడపుచున్న మహబూబాదలి వకీలుగారు గతవారమున విడుదలచేయబడిరి. వీరు రెండుసంవత్సరములకు పూర్వమొకబాలికను బలాత్కారముగా చెరచియుండిరి. ఇప్పుడెక్కడికివెళ్లినది తెలియదు.

మహాసభ

మేదరవకుల సేవాసంఘపు స్థాయిసంఘ కార్యదర్శులిటుల దెలుపుచున్నారు.

ఈశ్వరనామసం॥ర ఆషాఢశు॥ ౧౦ [జులై ౧౮–౧౯౩౭] ఆదివారము సాయంత్రము ౪ గంటలకు జెంకెడ్ హాలు సికింద్రాబాదులో శ్రీయుత పోల్కంరంగయ్యగారి అధ్యక్షతక్రింద మహాజనసభజరుపబడును.

శ్రీయుత రామచంద్రనాయకు బ్యారిష్టరుగారు
శ్రీయుత మాడపాటిహనుమంతరావువకీలుగారు
శ్రీయుత పండిత సోమనాథరావుగారు
శ్రీయుత బాజీకిషన్ రావు వకీలుగారు
శ్రీయుత శ్యామరావు కంట్రాక్టరుగారు

మున్నగువారు మన కులోద్ధారణముగురించి నుపన్యసించెదరు. మేదర సోదర, సోదరీమణులు ఇతరులును సకాలమువకు దయచేయ ప్రార్థితులు.

స్పెయిను యుద్ధ ఘట్టములు

భూయుద్ధము

"సంజయుడు"

ఇదివరకు బిల్బావనగరమును విద్రోహులు వశపరచుకొనినంతవరకు స్పెయిను యుద్ధకథ తెలుపబడియుండెను. ఇటుపిమ్మట బాస్కు ప్రభుత్వాధ్యక్షులగు సీనార్ అగూరిగారు బాస్కు రాష్ట్రమందు శత్రువులు వశపరచుకొనని ప్రాంతములలో కొంతకాలముండి జులై ౩వ నాటికి ఆరాష్ట్రము నేవదలి సాంటాండరులో ప్రభుత్వ సేనలను కలుసుకొనుటతప్పదయ్యెను.

విద్రోహసేనలు సాంటాండరువైపునకు నడచుచు మార్గములో అనేకస్థలములందు ప్రభుత్వసేనలను ఓడించి అక్లిన్ పర్వతమార్గమును పట్టుకొనెను. లియోను జిల్లాలో జరిగిన పోరాటములో ౩౦౦ మంది ప్రభుత్వ సైనికులు చంపబడినట్లును, ౭౫ మంది ఖైదీలుగ పట్టుకొనబడినట్లును, యుద్ధపరికరములు చాలచిక్కినట్లును విద్రోహులు ప్రకటించిరి. మాడ్రిడురంగమున ప్రభుత్వసేనలు ౧౪౦ రష్యనుమరఫిరంగుల సాహాయ్యములో విద్రోహుల సేనల నెదిరించగా విద్రోహులు ఆసేనలలో అనేకులను చంపి తక్కినవారలను పారద్రోలిరట. కాని మాడ్రిడునగరమునకు పశ్చిమమున జరిగిన యుద్ధములో ఇందుకు వ్యతిరేకముగ ౨౦ మైళ్ల దూరముననున్న బ్రూయినెట్ అనుస్థానమును ప్రభుత్వసేనలు వశపరచుకొని శత్రుసేనలను తరుమగొట్టి "విలనూవా డిలా కెనడా" అనుస్థానము పట్టబడెను; ఈ పోరాటములో ఒక విద్రోహ విమానమును ఒక ప్రభుత్వవిమానమును క్రిందత్రోయబడెను. జులై ౧౦వ తేదినాటికి ప్రభుత్వసేనలకు మాడ్రిడురంగమున అన్నివైపులను సంపూర్ణవిజయము కలిగెను; శత్రుసేనలు దక్షిణభాగమునకును, పశ్చిమభాగమునకును తరిమివేయబడెను. ౧౧ జులై నాటి ఉదయము ప్రభుత్వసేనలు మాడ్రిడుప్రధాననగరమునకు సరిగా పడమట ౧౫ మైళ్ల దూరములోనుండు "విలనూవా డెల్పార్డిల్లో" పట్టణమును పట్టుకొని ౬౦౦ మందిని ఖైదీలనుగ చేసికొని యుద్ధసామగ్రిని అధికముగవశముచేసికొనెను. ఇంతవరకు మాడ్రిడుకు పశ్చిమమున రాబట్టుకొనిన ప్రాంతములసంరక్షణకు గట్టి కట్టుదిట్టములను ప్రభుత్వము చేసికొనెను. మాడ్రిడుకు అన్నివైపులను యుద్ధము మహాఘోరముగ జరుగుచున్నది. ఇదిఇట్లుండ విద్రోహులు ప్రభుత్వపక్షమున పోరాడుచున్న ౩౦౦౦ "ఇంటర్నేషనల్ బ్రిగేడ్" మనుష్యులను మాడ్రిడులోను దానిసమీపమందలి యుసీదాలోను చంపి ముందుకునడుచుచున్నట్లు జులై ౧౦వ తేదినాడు విద్రోహుల అధికారులు సలడోలిడ్ నుండి బ్రాడ్ కాస్టు చేసిరి. ఈమాట ఎంతనిజమో ఏమో!

నౌకల పోరాటము

విద్రోహుల నౌకలు చేయుచున్న పోరాటమును యుద్ధమని చెప్పుటకు వీలులేదు. అందులోను ఈనౌకలపోరాటమందు ఎక్కువగా విద్రోహులనౌకలో లేక స్పెయిను ప్రభుత్వ నౌకలో (మొదటివేఎక్కువ) బ్రిటిషు నౌకలనో ఫ్రాన్సునౌకలనో, రష్యానౌకలనో, ఇటలీ, జర్మనీలనౌకలనో ఎదిరించుటయే సాధారణముగా జరుగుచున్నది

౮ జులైనాడు ఉదయము బ్రిగాస్టెల్ అను ఫ్రాన్సుదేశ వ్యాపారపుటోడ సాంటాండరురేవు ప్రవేశించుచుండ, విద్రోహుల యుద్ధనావలు ఈనావపై ఫిరంగులను ప్రేల్చి వశపరచుకొని బిల్బావరేవు చేర్చెను. బ్రిగాస్టెల్ నావకు తోడ్పడుటకై ఫ్రాన్సుప్రభుత్వమువారు రెండుయుద్ధనావలనుపంపిరిగాని, ౧౧ జులై నాటివరకు ఫలితమేమియుకనపడలేదు.

విమాన యుద్ధము

పూర్తిగా విమానములకు, విమానములకు యుద్ధమింతవరకుజరుగలేదు. విమానములనుండి ఊళ్లమీదను, మనుష్యులమీదను, నౌకలమీదను బాంబులువేయుటయే ఇంతవరకు జరుగుచున్నది. జులై ౩వతేదినాడు విద్రోహుల యుద్ధనౌక కనడియాన్ మీద ప్రభుత్వ విమానములు బాంబులువేసి ఛిద్రముచేసెను. ఇదేరోజు ప్రభుత్వ విమానములు విద్రోహులకేంద్రమగు బర్గసునగరముపై బాంబులువేయ ౧౫ మంది మరణించిరి. ౨౧ మంది గాయపడిరట. ౫ జులైనాడు విద్రోహులవిమానములు వలెన్షియాపైరెండు బాంబులువేసెను. జూను నెలలో ౪౯ ప్రభుత్వవిమానములు ౫ విద్రోహుల విమానములు స్పెయినుయుద్ధమందు ధ్వంసముచేయబడినట్లు విద్రోహులు ప్రకటించినారు.

—

చైనా జపానుల అకస్మాత్తు సంఘర్షణము

చిన్న పోరాటము గొప్పయుద్ధముగ పరిణమించుట

౭ జులైనాటిరాత్రి ఫెంగుటేనగర సమీపమున చైనా, జపాను సైనికులు వినోదార్థము పోరాడుచుండ అచటికి కొంతదూరముననున్న చైనా జపాను సైనికులు ఆపోరాటము నిజమైనదనితలచి తుపాకులను ప్రేల్చిరి. అంతటితో వినోదము నిజమైనయుద్ధముగ మారెను. రాత్రి ౫ గంటలకాలము యుద్ధముజరిగినపిమ్మట రెండుసేనల నాయకులును మాట్లాడుకొని కొద్దికాలముయుద్ధము నాప నిశ్చయించిరి. కానియుద్ధమాపబడి రెండుగంటలుకాకముందె మరల ఫిరంగులు ఎవరిచేతనైననేమి ప్రేల్చబడుటకుముందే యుద్ధముప్రారంభమై ౯వ తేదిపగలు ౧౪ గంటలవరకుగూడ యుద్ధముజరుగుచునే యుండెను. ఆటుపిమ్మట యుద్ధము విరమించబడెను—

ఈయుద్ధముసంగతి తెలియగనే జపాను సైనికాధికారులు తమసేనలకుతోడ్పడుటకై రామరఫిరంగులను, ౧౨ టాంకులను, కొన్ని లారీలనిండుగ సేనలను, కొన్ని విమానములనుపంపిరి; ఈసేనలున్న రైలుబండిని చైనాసేనలు అడ్డగించి, ఆపివేసెను. కాని జపానుసేనలుఎట్లైనను చైనాసేనలను చెదరగొట్టి వెన్నంటితరిమి చైనావారి సైనిక కేంద్రమగు లియోనాంగుమియో నగరమును స్వాధీనపరచుకొనెను. ఇట్లేలూకోచియో అను ఇంకొక చిన్నగ్రామమునుకూడ జపానుసేనలు వశపరచుకొని, నాంగుపింగు అను గ్రామములను ఫిరంగులతో ధ్వంసముచేసెను.

ఈపోరాటములో చైనాసైనికులలో మరణించినవారు గాయములుతగిలినవారలు కలిసిసుమారు ౨౦౦ మించి ఉందురనియు, జపానుసైనికులలో ౧౦ మంది మరణించిరనియు రూటరువార్త అంచనా.

కూలింగునగరమున విశ్రాంతిపొందుచున్నప్పుడు చైనా విదేశాంగమంత్రికి ఈసంఘర్షణవార్త చెలిసెను, తెలియగనే అతడు విమానములో నాంకింగుచేరి ఆసంఘర్షణము రాజ్యమందంతటను వ్యాపించకుండునట్లు యత్నించవలెనని ఫెంగుటేనులో సైనికోద్యోగులకు ఆజ్ఞలనుపంపెను. పీపింగునగర పరిపాలనము సైనికాధికారులవశముచేయబడెను. పీపింగునుండి హాంకోకుపోవు రైలుమార్గమున బండ్లునడుపకూడదని ఉత్తరువులగావించెను. చైనా సైనికులు పీపింగునందలి ఒకటినాశ్రయము ప్రవేశించి టోకియోకు టపాతీసికొనిపోవు విమానము నడ్డగించిరి.

మరల యుద్ధము

౯వ తేదినాడు ఆగియుండినయుద్ధము మరల మరుసటిదిన ముదయమున ప్రారంభమయ్యెను. జపానునుండి మూడుయుద్ధనావలు ఉత్తరచైనాకు పంపబడెను. కాని యుద్ధము ప్రారంభమైనకొద్దికాలములోనే సైనికాధికారుల అంగీకారముతో ఆపబడెను. యాంగ్ టింగ్ నది ఎడమఒడ్డునకు జపాను సేనలు, కుడిఒడ్డునకు చైనా సేనలుపోయెను. అయినను చైనా సేనలు వదలిపోయిన అక్కడి పట్టణములను జపానులు వశపరచుకొనుటతప్పదయ్యెను. ఈ రెండవరోజు ౧౦మంది జపానువారుచనిపోయిరి, ౨౦మందికి గాయములయ్యెను.

పీపింగు నగరప్రాకారద్వారములు మూయబడెను. టిన్ట్సిను నగరములోగూడ పరిపాలనము సైనికాధికారుల వశము చేయబడెను. ఉత్తరచైనానుండి పోరాటము ఇతర ప్రాంతములకు ప్రాకకుండజేయుటకు జపాను ప్రభుత్వమునారు తీర్మానించుకొనిరి. అంతేగాక చైనావారితో రాజీపడుర్చుకొనుటకు పూనుకొనిరి. అయినను ఫలితము ఎటుతేలినను అన్నిటికిని సిద్ధముగనుండుట మంచిదనితలచి, జపానుపశ్చిమభాగమున నిలవయుండు సైన్యమునకు హెచ్చరిక చేసిరి,

జులై ౧౦వ తేది యుద్ధము

౧౦ జులైనాటిరాత్రి పీపింగునగర సమీపమున పాపోషను గ్రామమువద్ద ౧౪ గం.లనుండి నాలుగుగంటలకాలము యుద్ధముజరిగెను. ఈ నగరములో గోల్ఫుక్లబ్బులోనున్న జపాను సేనలపై చైనా సైనికులు తుపాకులు కాల్చుటతో ఇది ప్రారంభమయ్యెను. రెండుసేనలకు చాలనష్టముకలిగెను.

౧౧ జులైనాటి యుద్ధము

ఈరోజుయుద్ధములో జపానుసేనలు చైనాసేనలనుఓడించి తరిమివేసెను. పీపింగునగర సమీపమున వాంగ్ పింగ్ నగరమును స్వాధీనపరచుకొనెను.

—

బ్రిటను కుయుక్తులు

బ్రిటిషుఓడలు స్పెయినునందు యుద్ధముచేయనివృద్ధులను బాలబాలికలను విదేశములకుచేర్చుచునేయున్నవి. జులై ౯వ తేదినాడు ఎడ్జ్బాస్టనునగరములో నెవిల్ ఛేంబర్లేనుగారు (బ్రిటిషుప్రధానమంత్రి) ఉపన్యసించుచు ఇంతవరకు ౪౦ వేలమంది స్పెయినుదేశపు అనాథులు విదేశములకు పంపబడినందుకు స్పెయినువారు బ్రిటిషునౌకాధికారులకు చాలకృతజ్ఞులై యుండవలెనని సగర్వముగచెప్పిరి.

నిజమే! కృతజ్ఞతకు బ్రిటను నౌకాధికారులు ఆర్హులనిపించుకొనుటకు ఇంకొక కారణముకూడ ఉన్నదన్నట్లు సూచించుచు రోమునగరమునుండి వెలువడు ఒకపత్రికలో ఇటలీ ప్రభుత్వమున నౌకమంత్రియగు సెనార్ గయాడా గారు ఇట్టిఆరోపణల ప్రకటించిరి. "బిల్బాయందలి అనాథులనుతీసికొని పోవుటకై పంపబడినవావలలో ౪ ఫిరంగులు పంపబడినవి." బలే! ఈఆరోపణ జులై ౧వ తేదినాటికే చేయబడెను. దీనికి ఛేంబర్లేనుగారు ఏమి సమాధానమిత్తురో?

స్పెయినులో ఇటలీ జర్మనీలపట్టుసడలించుటకు బ్రిటిషు ప్రయత్నములు

ఇటలీజర్మనీల ఎదురెత్తులు

బ్రిటిషువారి మొదటిఎత్తు

తాటస్థ్యవిధానముయొక్క అపజయము

(మా విదేశ విలేఖరి)

స్పెయినులో జరుగుచున్న యుద్ధములో ఇటలీ, జర్మనీలు విద్రోహులపక్షమునకు అపారము మనుష్యులనుపంపియు, యుద్ధసామగ్రి నొసంగియు సహాయము చేయుచుండుట బ్రిటనునకు చాలకంటకముగనున్నది. ఇటలీజర్మనీల యత్నమువల్ల విద్రోహులు జయమందుచో స్పెయినురాజ్యమంతయు ఇటలీజర్మనీల చేతులలోపడుటవల్ల వాటిబలము హెచ్చుటయేగాక, ఇంకను నిక్కి ఇతరదేశములను వశపరచుకొనుటకు ప్రోత్సహించునవియు, ఇట్లుకాకుంటె బలవంతుడను మహోకరు ఏర్పడుట ఎప్పటికైనను భయపడదగినదేయనియు, బ్రిటను మొదటినుండియు గ్రహించుచునే ఎట్లైనను ఈస్పెయిను యుద్ధములోనుండి ఇటలీజర్మనీలయొక్కయు ఇతరదేశములయొక్కయు జోక్యమును తొలగించి స్పెయినుయుద్ధమును ఇతరత్ర వ్యాపించనీయకుండ ఆదేశముపట్టుకేనుంచుటకు ఎన్నెన్నోయుక్తులు చేయుచున్నది.

అందుకై స్పెయినులోకి విదేశములనుండి వాలంటీరు లెవరుగానిపోయి ఏపక్షమునకును సహాయము చేయకుండునట్లు కట్టుదిట్టములు చేయించయత్నించెను. కాని రష్యావాలంటీర్లు ప్రభుత్వసేనలకు సహాయపడుచున్నారనుకొని తాము వాలంటీర్లను పంపుటమానజాలమని ఇటలీ జర్మనీలు, వాలంటీర్లను పంపుచున్నవిగనుక మేమెందుకు పంపకుండ ఉండవలెనని రష్యావారును వాదులాడుకొనిరి, కాని బ్రిటను పట్టుబట్టి మరికొన్నిరాజ్యములతోకలిసి తాటస్థ్యసంఘమునొకదానిని యేర్పరచి, అందులో జర్మనీ, ఇటలీ, రష్యాలుకూడ చేరునట్లు చేసి, సమిష్టిఆలోచనద్వారా తనసూచనను ఆమోదింపచేసెను. అప్పటినుండి క్రొత్తగవాలంటీరులు ఇతరదేశములనుండి స్పెయినుకుపోవుట చాలతగ్గెను. కాని ఇదివరకు పోయియున్నవారినందరినికూడ ఎట్లైననురప్పించవలెనని బ్రిటనుయత్నము. కానిఇందుకు ఇటలీజర్మనులు తోడ్పడుటలేదు. ఇట్లుండ స్పెయినులోకి ఇతరదేశములనుండి ఆయుధాది యుద్ధపరికరములు పోవకుండచేయుటకు బ్రిటను తాటస్థ్యసంఘము ద్వారా యత్నించుచు ప్రారంభించెను. స్పెయినుదేశముయొక్క నాలుగుపైపుల ఎల్లలలోనుండి స్పెయినులోకి ఆయుధాదిసామగ్రినిపోనీయకుండ చేయుటకై ఒక్కొక్కదేశప్రతినిధులనురక్షకులనుగనుంచెను. మఱియు సముద్రములోకి యుద్ధము ప్రాకకుండజేయుటకును సముద్రములో వ్యాపారము నిరాటంకముగా సాగుచుండుటకును సముద్రముపై వర్తకనావలరక్షణకు ఒక్కొక్కరేవులో ఒక్కొక్కదేశప్రతినిధులనుస్థాపించెను. విదేశనౌకలపై యుద్ధకక్షలవారలెవరును బాంబులువేయకుండ కాపాడుట ఈరక్షకులపని. ఇట్లుండ ఒకజర్మనీనావపై స్పెయినునావయొకటి బాంబువేసినసందర్భములో ప్రతిక్రియ చేయకున్నను తమబలముచూపించి బెదరుపెట్టుట తాటస్థ్యసంఘమువారిని తిరస్కరించుటకై జర్మనీ దానివెంట ఇటలీ కోరినసంగతి, అందులకు బ్రిటను ఫ్రాన్సులు అంగీకరించకుండుటయు, దానిపై కోపమువచ్చి జర్మనీ, ఇటలీలు తాటస్థ్యసంఘమునుండి లేచిపోవుటయు ఇదివరకు తెలిసినవిషయములే.

ఈసంఘర్షణము తప్పించవలెనని బ్రిటనుఎంతో యత్నము చేయుచున్నది. జర్మనీఇటలీలు తాటస్థ్యసంఘమునుండి తొలగుటచే, వాటిప్రతినిధులు రక్షణచేయుచుండిన సముద్రపురేవులలో ఇతరులను ఏర్పరచవలసిరాగా, క్రొత్తవారలనేర్పరచువరకు బ్రిటనుఫ్రాన్సులే రక్షణభారము వహించవలెనను సూచనను బ్రిటను లేవదీసెను. అందుకు జర్మనీ, ఇటలీలుఅంగీకరించకపోగా, మధ్యలోపోర్చుగల్ దేశము తనపైపునందు స్పెయినుఎల్లలలో మధ్యస్థులరక్షణాధికారమునకు సౌకర్యములనొసగజాలమని బ్రిటనుకు తెలియజరచెను. పోయిన జూలై ౧౩ వ తేదినుండి ఫ్రాన్సుకూడ ఇట్టిచర్యనేతనకును స్పెయినుకును మధ్యనుండు సరిహద్దువిషయములో అవలంబించినది.

బ్రిటనుఫ్రాన్సు సముద్రరక్షణభారమును సంపూర్ణముగా తామే అవలంబించుటనుగూర్చి అనేకప్రభుత్వములకు తెలియజేయబడెను. మొత్తము ౨౩ రాజ్యములలో ౨౦ రాజ్యములు ఆమోదము తెలిపినవి. ఇట్లుండ ఇటలీజర్మనీలుకలిసి ఆసూచన నంగీకరించక స్పెయినులోయుద్ధము చేయుచున్న ఇరుపక్షములకును సమరము చేయుచున్న రెండురాజ్యములకు ఇవ్వదగినహక్కుల నీయవలసినదని సూచనజేసెను.

౨ జూలైనాడుజరిగిన తాటస్థ్యసంఘ సమావేశములో ఈసూచన ఆలోచనకువచ్చెను. బ్రిటను, ఫ్రాన్సు, రష్యాదేశములుచాల ప్రాతికూల్యముజూపెను. స్పెయినుసరిహద్దులలోను రేవులలోను యుద్ధనౌకలను కాపలాకైఉంచక మధ్యవర్తులను ఏర్పరచుటకై జర్మనీప్రతినిధిచేసినసూచనలకుగూడ ఎవరును అంగీకరించలేదు-కనుక ఈవిషయమును తాటస్థ్యసంఘముయొక్క సమగ్రసమావేశములో చర్చించుటకువాయిదా వేసికొనిరి.

జూలై ౯వ తేదినాడు సమగ్రసమావేశములో హాలండుప్రతినిధి బ్రిటనుప్రతినిధియగు ప్లిమత్ గారిని తాటస్థ్యవిధానము విషయములో జనించిన అభిప్రాయభేదములను తొలగించి సంధికుదుర్చుటకై మధ్యవర్తిగ నెన్నుకొనవలెనని చేసినసూచన ఆమోదించబడెను. ప్లిమత్ గారు ఎట్లుఈచిక్కుపరిష్కరించును? ఇపుడు స్పెయినుకుతూర్పునను, పడమటను, పోర్చుగల్, ఫ్రాన్సు ఉండుచిక్కులయందును తొలగినకాపలానుఎట్లు పునరుద్ధరింతురో!

వింతలు విశేషములు

౨౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦ మైళ్ల దూరములో ఆకాశమున క్రొత్త ప్రపంచములు

ఇంతవరకు కనుగొనబడిన క్రొత్త ప్రపంచావిర్భావములన్నిటికంటె ఎక్కువదూరముగ నున్నట్లు కనుగొనబడినది "బూటిస్ నెబ్యులే" (బూటిస్ తేజఃపుంజము) ఇపుడు దీనికంటెదూరముగ ఈ భూలోకమునకు సుమారు ౨౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦ రెండు మహాక్షితులు, అనఁగా, రెండువందల శతకోట్ల శతకోట్లు, మైళ్ల దూరమున ౨౦౦ క్రొత్త తేజః పుంజములున్నట్లు, కాలిఫోర్నియాలోనున్న "విల్సన్ అబ్జర్వేటరీ అనబడు నక్షత్రమండల పరిశోధనశాలలో టెలిస్కోపుచే కనుగొనబడినది. ఈ తేజఃపుంజములు క్రమక్రమముగ క్రొత్తప్రపంచములుగనేర్పడగలవట; దీనికిపేరు "హైడ్రా నెం. ౧" అనిపెట్టబడినది. ఈక్రొత్త తేజః పుంజముల సమూహమును ఫోటోగ్రాఫుతీసికొనుటకు చాలకాలముపట్టెనట! ఆక్రొత్తజ్యోతిఃపుంజముల ఫోటోలనుదీసిన వెలుతురు ౩౫౬౦౦౦౦౦౦ ఏండ్లక్రిందట మూలస్థానమునుండి బయలుదేరియుండెను. అది సెకండు ౧కి ౧౮౬౦౦౦ మైళ్లదూరము వంతున ప్రయాణము చేసినను పైచెప్పబడిన దూరమునంతయు పూర్తియగుటకు ౩౫౬౦౦౦౦౦౦ ఏండ్లుపట్టెను. అదిమొదలుకొని ఆక్రొత్తప్రపంచములపుంజము ఇంకను వెలుపలికి సెకండు ౧కి ౧౨౫౦౦౦ మైళ్ల లెక్కన జరుగుచుండినది. ఇపుడీప్రపంచ సముదాయ మెచ్చటనున్నదియు ఎవరికిని తెలియదు.

ఇంతేగాక గతసంవత్సరము అదేఅబ్జర్వేటరీలో ఒక తెల్లపొట్టి నక్షత్రముకనుగొనబడినది. ఈనక్షత్రమందుండు పదార్థము అన్నిటికంటె చాలబరువైనదట. దీనిని "రాస్ ౬౨౭" అని పేరుపెట్టినారు.

— —

అభినవ "నీరో" చక్రవర్తి

కాలుతున్న తన విమానములో యంత్రముల ఫోటో తీయుట

విమాన దహనావశేషములు పంచిపెట్టుట

విమాన నాశనము నూతన పరిష్కారమొనరించుట

మన భూమండలముపై వాయుమండల మున్నది: ఇపుడు విమానములు వాయుమండలములో తిరుగుచున్నవి. శాస్త్రపరిశోధకులు విమానములను ఈవాయుమండలమునకు పైగనుండు స్ట్రాటోస్ఫియరులో విమానములనునడిపించుటకు చిరకాలముగా ప్రయత్నములు చేయుచున్నారు. కాని ఇంతవరకు సంపూర్ణ సాఫల్యము గాంచలేకున్నారు. ఈ వాయుమండలోపరిభాగమున గాలితక్కువ. చలిఎక్కువ, ఉష్ణమునున్న. ఇవి భూమికిపైన ౮ మైళ్లుదాటిన నుండు లక్షణములు.

ఆట్టి స్ట్రాటోస్ఫియరులో సూర్యకిరణముల తీక్ష్ణత ఎట్లుండునో కనుగొనవలెనని గొప్పసైంటిస్టుపికార్డుగారియత్నము. ఇంతవరకు సైంటిస్టులందరును కిరణప్రసారము నిశ్శబ్దముగ నుండునని నమ్ముచుండ, పికార్డోగారు తాను రెండ్లక్రింద విమానములోస్ట్రాటోస్ఫియరులో సంచారము చేసినప్పుడు కిరణముల ప్రసారము పక్షపాతమువలెనుండినట్లు చెప్పిరి. వారు కనుగొనినవిషయమేదైనను వారిప్రయాణములో జరిగినచిత్ర ... పత్రికలకు ... టికిని పెద్దవార్త యకె ... విమానయంత్ర ... స్ట్రాటోస్ఫియర్ ... విమానము ... ముకు శక్తి ... వాయుచు చేయుండెను, ... నమెగి ... చేయుండెను. ఇల్లు భూమిపై పది మైళ్లదూరముపోయెను. విమానములో ౧౦ గంటలకుసరిపోవునంత ప్రాణవాయువుమాత్రమే ఉంచుకొనబడెను. కాని విమానము ౧౫ గంటలకుకూడ క్రిందికిదిగుట కనపడనందువలన. ఈప్రయత్నమునంతయు చూచుచుండిన పికార్డుగారిమిత్రులకందరికి గుండెలు దడదడ కొట్టుకొనుచుండెను. తుదకు ఆవిమానమీ ఆస్ట్రియాదేశములోని ఓబర్గర్లియునుపట్లెకు సమీపమునపడినట్లును అక్కడ పికార్డుగారు విమానముదిగి ఒక మంచుదిబ్బపైకూర్చుండి ఏమేమిజరిగినదివ్రాసికొనుచు, యంత్రమునందలి కొలతలలెక్కలు మున్నగువానిని పరిశీలించుచుండినట్లును పత్రికలో వార్తవల్లగాని జరిగినసంగతి పికార్డోమిత్రులకు తెలియదాయెను. తనకై జరిగిన ఇంతఆందోళనకు పికార్డో ఆశ్చర్యపడుచు విమానములో హైడ్రోజను వాయువుకోశ ద్వారము చెడుటచే; ఆవాయువుయొక్క ప్రభావమువజృంభించి, అణచ సాధ్యము గాక విమానమును పైననే తేలియాడునట్లుచెసెనని చెప్పి, తాము చేర్చిపెట్టికొనియున్న ప్రాణవాయువు అనుకొనినంతదానికంటె ఎక్కువకాలము సరిపోయినందుకుఆశ్చర్యపడిరి.

ఇంతకష్టపడి,వాయుమండలము దాటినపుడు సూర్యకిరణప్రసారము పక్షపాతమువలె నుండునదియు కనుగొనిన అంశములోని సత్యమును తనమిత్రులకు నిరూపించుటకై పికార్డుగారు ఈసారి తనమిత్రుడగు ప్రొఫెసర్ కోజిన్సుగారితోకలిసి విమానమెక్కి పూర్వముకంటె ఎత్తుగపోయినారు. పికార్డుగారి జన్మనక్షత్ర విశేషమేమోగాని ఈసారికూడ ఉపద్రవపీడనము వారివిమానమునువదలలేదు. పికార్డు పూర్వము హైడ్రోజనువాయువువలన కలిగిన ప్రమాదమును, ఇటీవల హిండెన్బర్గుకుజరిగిన ప్రమాదమును దృష్టిలోనుంచుకొని హైడ్రోజను వాడక, సామాన్యవాయువునే వేడిచేసి, తేలికయగునట్లుచేసి దానితో విమానమును పైకి లేచునట్లు ఏర్పాటుచేసికొనెను. అనగా హైడ్రోజను వాడుటకుపూర్వముండినపద్ధతి నవలంబించెను.

ప్రొఫెసర్ కోజిన్సుగారు మంటచేసి వాయువును వెచ్చచేయుచుండ, వాయుకోశమునకే నిప్పంటుకొని మండసాగెను. అప్పుడు బెల్జియను వైమానికులు నిప్పును చల్లార్పయత్నించుచుండ, పికార్డుకెమెరాపట్టి జరుగుచున్నదానినంతయు శాంతముగ ఫోటో దీయుచుండెను. అంతయు జరిగిపోయినతర్వాత, అమ్మివిని. విరిగినవస్తువులను అందరికిపంచిపెట్టె. ఎట్లైనను తనవిమానమువల్ల [౧] సూర్యకిరణములతీక్ష్ణత ఎంతప్రబలమునగనున్నను, గాలిప్రవేశింపని విమానములోనుండవచ్చుననియు. [౨]వాయుమండలముపైన విమానమునడపించవచ్చుననియు తెలిసినట్లుచెప్పిరి.

"బిచ్చగాడ్డి బద్ధ"

[-అ వ శేష భాయి]

పంతు: సరే! నీవు నాకు సాకరవు నాకెంత మాత్రం కష్టంగాకుండ వుండాలి నేను జేసు టాన్కాగా నిన్ను పెట్టుకుంది అంటే యింటిని పూర్తిజేయాల్సొంటుంది సోమరి ప్రపంచంలో బాగుపడ్డేదు నేను కోప గుండిని సోమరిని చూచానంటే నాకు మహంతకోపం దాంతో నీనౌకరూడుంది వింటున్నావుకదూ ఆలోచించుకో నా వద్దతిజాగ్రత్తో వుండాల్సొంటుంది సుమా ఆయితే యింటిచాకిరీ చేశావా? నూట్లాన వేం?

రాము: అయిందండి బాబూ!

పంతు: యింతవరకెందుకు చెప్పలా? యింతాల స్యమా? సరే మరింకా అస్యమెందుకు? తిం దామా?

కడుపు బనవన్నాఆని పంతులుగారు కడుపు నగిలేట్టుగా మెక్కేశారు నామకోర్ధంమిగి ల్చిన రెండుబుక్కలు రాముడు తింటూండ గానే పంతులుగారన్నారు

రాముడూ! రెండుజాము లైపోయింది కొంచెం పరుంటా తొందరగావెళ్లి పట్నం లోని యిండ్లన్నితిరిగి బిచ్చమెత్తి తీస్కరా వాలి యింటిముందర గట్టిగా అర్వాలి వూరేక తిరిగి డబ్బులు తీస్కరాకపోతివా చూడు- చూస్తాగా యేంతెస్తావో! తిరిగింది, తిరుగంది అంతా తేల్తుంది

రాముడు రెండుమెతుకులు నోట్లో వేసు కొని బయల్దేరాడు బిచ్చానికి పంతులు బొర్రె నెమరు వేసుకుంటాడు సాయంకాలానిక్కి రాముడు జేబునిండా డబ్బుదెచ్చి పంతులుగారి కిచ్చాడు వారేగా మెక్కడాన్లు

యింట్లో యిద్దరిలా — రాముడు తెచ్చిన బిచ్చం జమచేస్తూ అన్నెల్లా కాలంగడిపారు పంతులుగారివద్ద రాముణి కష్టఫలితంగా యీ షైరూపాయలు కూడాయి షైకము యింటా విడకు బంపాలని పంతులిక్క తొందర కల్గింది రాముణ్ణి పిలిచన్నాడు-

వరే! నీవు మావూరికెళ్లాలన్సొంది యింట్లో మా అవిడ కష్టపడుతూండాలి అందుకని కొంతపైకం యిచ్చిరావాలి కాని యింతకాలం పరదేశంలోవుండి వస్తుండినా ఆనుకున్నంత పైకం బంపలేక పోయానని దిగులుంది యేంచేయాలి నీదిదెప్పు నీ సోమరితనం చూస్తే నిన్నె ప్పుడో గెంటేశేవాణ్ణేకాని నిన్ను చూస్తే గుండెకుర్తుంది యేంచేయజాల కడుపు క్షంపెట్టినా నేలేమంటే నీవు వస్తేగా? అయినా యింకా చూస్తూన్నా బాగుప డ్తావా, పాడైపోతావా అని పరే నీవుమాత్రం రేపే వూరికెళ్లా కోరికల చంపి నివ్వ జేయగ [illegible] కందీయాలి-

కాని [illegible] చ్చం? కడుపు కెలా! వుండంతా బంపుతున్నాగా రెండు రోజులాగెళ్లు- యీ రెండు రోజులంతా సుష్యాత్రివరకు బిచ్చమెత్తి బాగా తీసుక రావాలి- లేదా చచ్చావన్నమాటే సుమా జాగ్రత

వచ్చిన వెడి రాముడు రెండురోజుల్లో అరు రూపాయిలు తెచ్చిచ్చాడు- పూరికెళ్తూ రామ న్నాడు:

"దోనకేమైన దయతో బిచ్చంవెయ్యరా బాబు"

పంతులుగారిక్కి నిప్పు తొక్కినట్టయింది కో పంపట్టలేక అన్నాడు

రాముడూ! యేమన్నావు. దోవబిచ్చమా? దయతోనా? నీవంటిసోమరిపై డబ్బు పాడుచే సేవాణ్ణిగాను నేను. నన్ను పాడుచేసేందుకే వ [illegible] నిజస్వభావ మెక్కడ దాగుండె.

ప [illegible] ంగోడ్డు నెగబెట్టావురా! నీవు

దో [illegible] వస్తుండాలి. గాడ్దా! అయి

నా [illegible] మేనా- మేలుచేసినవారికే

ముప్ప [illegible] నలోపూర్వేస్తు? పక్లెలుదే

వు? [illegible] వ్యాలుంటూ! కష్టపడి

డబ్బుసంపాదించు పాడుచేయక [illegible] తెచ్చియి యా. లింతే! [illegible] మాట్లాడావంటే బతుకవుసు మా. సంపా [illegible] నేలేకుం

టె యెప్పుడో

పం [illegible] -పొ

రపా [illegible] వా

డు- [illegible] ణం సాగించాడి.

౪

పూరట్టే మూరంలేపున్నా దోవలో దినమం తా బిచ్చమెత్తుచు రాత్రిళ్లు మాత్రం ప్రియా ణంసాగిస్తూ వారంరోజులిక్క చేరాడు-పంతు లిచ్చిన డబ్బు లెక్కట్టు అమ్మగారి కంది చ్చాడు

ఆనిడె వుత్తమైనమనిషి-మర్యాదగలది-పని మిటిప్రేమతో మనిషినిబంపాడని సంతోషిం చి రాముణికన్నంపెట్టి యోగక్షేమాలిలా విచా రించింది-

"రాముడూ! మావారికేమైనా తాకీల్దారెందా? లేకుంటే యింతతొందర్లో యింతపైకమెలా బంపారు? పెద్దమేడలో హాయిగా బసచేసి యుంటారు-నౌకర్లెంతమంది? బండి పెట్టారా? మోటారా?

రాము:-దొరగారాహీగా వున్నారు- నౌకరేం చిక్కలా- మిద్దెలేదు-మేడలేదు- నేనే వారి నౌకర్ని-దినమంతా పూరుగాలించి బిచ్చం తె చ్చివారికిస్తా-దాన్తో మాజీవితాలేగాక తమకు గూడా కూడబెట్టి బంపారు

కొంతసేపావిడలా ఆలోచించింది

"అయితే నీవొక్కడివే తిరుగుతావన్నమాట వారుమాత్రం నీవెంట రారుగదూ?

రాము:- అవును- నేనొక్కణ్ణే- అందుకేగా నేనుంది-

ఆవి:-ప్రతిరోజూ వారు నీతో లెక్కేసుకొరు యెన్నింట్లుతిర్గావని, యేం తెచ్చావని విచారించరూ?

రాము:-అదేంలేదు- తెచ్చిందేదో వారి కిచ్చే స్తూంటాను-

ఆవిడ కమితమైన కోపంవచ్చినా కప్పేసి సంతోషంగా వున్నట్టే అంది-

"నేననుకుంటూనే వున్నాను- వారమితమై న సోమర్లు నిర్లక్ష్యంకలవారు, యింటేముంది యెవరొచ్చింది, యెంత తెచ్చింది సుతరామ పట్టించుకోరు-చాలామట్టుకు, అవకూడ్దుగాచి అవివేకేసుమా! వుదారపురుషుడేమో!

....

యేమటంటివి? లెక్కేసుకోరుగా! నిజం గా వారికొళ్లికి మొక్కాలి మనమంతా యితర్ల పై వారికెంతో విశ్వాసం- కాని యీప్రపం చానికి పనికొస్తారా? యిట్టివారు భాగ్యవంతు లౌటం కల్ల- వారి స్వభావ మెట్టిదో దెల్సు! వొకవేళ నీవు దుర్బుద్ధి, దురాశ కల్గి దొరికింది దాంట్లో కొంతదాచి అదినీపిల్లలిక్క బంపిన వారికేమిరా! యింతతగ్గిందుకనీ విచారిం చు పాపాన్కి వొడిగట్టరు- వారికున్న అమా యకత్వం. ఆమెనమామగారి గుణాలు వార్కి పూర్తిగా సాదుచేసి తీర్తాయని యనుకొంటూ నేయున్నా యిట్టి సత్పురుషుల్ని మోసంచే యుటం మహాపాపం-మావార్ని యెలాకాపా డ్తున్నావో ఆదైవానికేతెలుసు నీవన్నట్టు వారు నీవిషయంలో చేసిన, చేయుచున్న వుపకారం యేదేదు పత్నాలు జన్మాలకైననీవుదర్చలేవు- చెప్పొద్దు-వారిమాటను జవదాటకవుంట మే నీ కు కీర్తి. మేలు, శుభం- నేను చెప్పాల్సిం దేముంది? అంతా మావారుపదేశిస్తూనే ఇదివరేక--

శిథిర్ బాబుగారికథ యిక్కడాపారు అయినా ముందిక చెప్పాల్సిందేముంది- అం తా అయింది- ఫలితం విశదంగామంటేగా లాగాల్సొంటుంది- నా కనుకొన్నది లభించిం ది-మాటనిల్పింది-పేరొచ్చిందన్న మాటేగా-

---

అపరాధం

[—౨వ పేజి తరువాయి]

స్నరి. "నేను మంచి బీడాలు తెచ్చినాను గా—ఇదో ఇదిగో వేసుకో" అంటూ వెంకట్రావు ఆమెనోటికందించినాడు.

ఇట్లా సరసాలతో ప్రారంభమై వారు ఆనందంలో తన్మయులైపోయినారు. సమీపంలో నుండే పెద్దబంగ్లానుండి ఒకటీ—రెండూ—అంటూ ౧౨గంటలు కొట్టినారు........

* * * *

"రాంకుమారీ! నీసహవాసంలో ఈదినం పొందిన ఆనందంఎన్నడూ నాకు లభించలేదు సుమా. నాదొకకోరికవున్నది. అదితీర్చవూ" "ఏమిటో! సెలవియ్యండి చూస్తాం"

"ఏమీలేదు నీవు తెనుగుదేశంస్త్రీగా కనబడుతున్నావు. మంచిఖాన్దానీ లక్షణాలు కనపడుతూవున్నవి నీవద్ద. నీచరిత్రయేమో కొంచెము చెప్పరాదూ విందాము"

ఈమాటలువినేవరకు రాంకుమారిలో అకస్మాత్తుగా మార్పుకనబడింది. ఆనందమంతా మటుమాయమైంది. రెండునిముషాలు ఏదోవిచారంలో మునిగిపోయింది. కండ్లలోగిర్రున నీళ్లు తిరిగినై.

"ఏం! రాంకుమారీ! ఏం! నీకేంకష్టంవుంది. చెప్పు! నన్ను నీఆప్తున్నిగా భావించుకో. నీకిదివరలో ఎవ్వరూదిక్కు—లేకుంటే ఇదిగో నేనున్నాను ప్రమాణంచేస్తానమ్మ, విచారపడవద్దు."

"ఏంచెప్పేదునండీ నాకథ. అది ఒకచిన్న భారతంగావుంది. మీరున్నూ మాదేశంవారే కావున మిమ్మల్ని చూచినప్పటినుంచీ ఆదో మోహమూ మీపైన ప్రీతికలిగింది. నాకథ ముక్తసరుగా చెప్తానువినండి—"

"నాది కరీంనగరుజిల్లా. గ్రామంపేరెందుకులెండి. ఏదోయిట్లే అజ్ఞాతవాసంలో యీనీచవృత్తిలోనే చావనీయండి. మాతల్లిదండ్రులు మంచి వైదికనిష్ఠగల బ్రాహ్మలు. నాకు యిద్దరన్నదమ్ములున్నారు, నాపెండ్లి నా యెనిమిదో సంవత్సరమేజరిగింది. నామొగుని ఊరుకూడ కరీంనగరుజిల్లాలోనేవుంది. వాండ్ల సంసారం బాగాజరుగుతూవుండేది. చుట్టూ ౫—౬ గ్రామాల పౌరోహిత్యం నామొగునియింటివాండ్లది. నేను కాపరానికి ౧౨వఏట భర్తయింటికివెళ్లితిని. నాభర్తకూడ నన్ను బాగాప్రేమించేవారు. అత్తమామలుకూడ చాలమంచివారు. ఏదో అనుభవంచాలనిపిల్లఅని నన్నంతగాకష్టపెట్టకుండా చిల్లరపనులుచేయించుతూ సంసారంనడుపుతూ వుండేవారు. ఇట్లారెండేండ్లు కాపురంచేస్తూవచ్చినాను. మామామగారు కొన్నాళ్లు చాలా జబ్బుచేయడంచేత ౪ మైళ్లదూరములోవుండే తాలూకా ఆస్పత్రిలో చేర్చి చికిత్స చేయిస్తూవచ్చినారు. ఒకనాడు అయన్ని చూడ్డానికని నాభర్త మాఅత్త వెళ్లినారు. నేనొక్కతనే యింట్లోవుండిపోయినాను. ఆనాడు సాయంత్రం సుమారు ౭ గంటల కాలంలో మాయింటియెదుటవుండే "ఖాసీం" అనేవాడు ఒకబండిలోవచ్చి,

"అమ్మా మీమామకి యెక్కువతక్కువఅయింది, బెటికిపట్టిపోర్ మీఅత్తమొగుడూ మీకోసంబండి పంపిస్తున్నారు రాండీ జల్దీజల్దీరాండీ." అన్నాడు. నేనున్నూ దుఃఖిస్తూ యిల్లువాకిలిబంద్రముచేసి, తాళంవేసుకోని బండిలోయెక్కినాను. రెండుగంటలపైగా బండి పోగానే నడిచింది.

౧౦"ఏమిసాయెబూ యింకా ఆస్పత్రి రాలేదేమి?"

"వస్తుంది, వస్తుంది దగ్గరకేవచ్చినాము".

"ఆ మైళ్లేగా! యింతసేపా? యెక్కడికి పోతున్నావోయేమో"

"ఏంభయపడవద్దు.నీపాఖానీకి—నాప్రాణం యిస్తాగా, ఊకో."

కొంతసేపటికి ఒకగ్రామంలో ప్రవేశించి ఊరిబయట ఒకయింట్లోకి తీసికొనిపోయినాడు

"మరీనాశ్కెక్కడసాయెబూ" అంటే కిలకిలనవ్వి.

"అరే అపువ్వాచారూబామ్మణ్‌తో యేంచేస్తావ్. నీకే మేంబాగాకేమేం చెప్పు నీకే చెప్పావదే" అని తమాషాలుచేయబట్టినాడు. శరీరమంతా చెమటలు పోసినవి. నోరెండుకొనిపోయింది. మరియిద్దరు దుర్మార్గులులోపలప్రవేశించిరి. ఒకపిస్తులు నాపైగురిపెట్టి యేమన్నాగడబిడచేస్తివా నీప్రాణం తీసుకుంటాం అని బెదిరించిరి. తర్వాతఆయుగ్గురుబలవన్మానంచేసిరి.... నాగ్రహచారం ఇట్లావుంది. యెవరేమిచేస్తారు!

"అయ్యో! పాపం. రాంకుమారీ, యెంత ఘోరం యెంతఘోరం!" అని వెంకట్రావు అన్నాడు.

"అదే నాగ్రహచారానికి ప్రారంభం. వాండ్లు నన్నునిర్బంధములో చాలాదినాలుంచినారు. ఊరూరు తిప్పినారు. తుదకు ౩ నెలలు తర్వాత ఒకనికి ౩౦౦ రూపాయలకు అమ్మిపోయినారు. ఆతడును మహ్మదీయుడు. ఆతనిల్లు చాలాగొప్పది. లోపలి భాగంలో యిద్దరిదాసీల కాపలాయుంచినాడు. ఇట్లా ఒకమాసం జరిగింది. ఒకనాడు ఉదయాన్నే పోలీసువారు "ఖాసిం"ను ఇంకో యిద్దరిని (వారు మొదలు ఖాసింతోవచ్చి నామానభంగం చేసినవారే) వెంటబెట్టుకొని నేను వుండే యింటికివచ్చి యింటి యజమాన్ని పట్టుకొని యిల్లుశోధించి నన్ను విడిపించుకొని పోయినారు.

"తర్వాత ఏమైంది" అని

"తర్వాతకథ యేముంది. కచ్చేరిలో విచారణజరిగింది. అవన్నుకికి శిక్షలువేసినారు.

"బాగుంది. కాని నీకీయవస్థయెట్లువచ్చింది. అది చెప్పకపోతివి.

"నన్ను మావారు బహిష్కరించినారు. నేనే ఖాసీంవెంట లేచిపోయి లేడిపోయినానని నామీద నిందమోపినారు. నాదేమిన్ని తప్పులేదని ప్రమాణాలుచేసి చెప్పినాను. ఎట్లైన నిన్ను పడిమందిపోయినాను. నీవు పతితురాలవైనావు. ఇంక నీవుమాయింట్లోవుంటె మావంశానికపకీర్తి. మాకపనేతొక్కవద్దు అని అన్నారు. నేనున్నూ మొండికేసుకొని యింట్లో దాసీపనియైనా చేస్తానని యిల్లువదలకుండావుండినను, వారు వీరు చెప్పగా చెప్పగా బయట యింతఅన్నం యెత్తివేస్తూవుండేవారు. నా తల్లిదండ్రులకుగూడా దీనంగా వ్రాసుకున్నాను. ఎన్నిజాబులురాసినా జవాబులేదు. కొన్నాళ్లకు తాళకిపోయి ప్రాయశ్చిత్తమన్నా పెట్టుకవస్తామువద అని నన్నువెంటబెట్టుకొని వచ్చినారు. మీపాండాయింట్లోనే దిగినారు. రెండుదినాలున్నారు. తామేదో తీర్థానికి పోయివస్తామని చెప్పివెళ్లినారు. మళ్లీరాలేదు. మరొన్నాడు పాండాయిట్లన్నాడు.— "మీవారు తమదేశానికివెళ్లిపోయినారు. మళ్లీవస్తే చంపివేస్తామన్నారు. ఇకనీయిష్టం."

"నాకు పట్టరానిదుఃఖమువచ్చింది. కాని యేమిచేయగలను! దిక్కు—లేనిదాన్నైపోతిని. కొన్నాళ్లు పాండా అన్నం వేస్తూవుండినాడు. తుదకు నన్నునిర్బంధించి నన్ను ఉంపుడుకత్తెగావుంచుకున్నాడు. ఇటీవలనే పోయిన సంవత్సరం ఆమాసలిపాండా పెండ్లిచేసుకున్నాడు, నాకీయిల్లు కిరాయకుఏర్పాటుచేసి నన్ను వదలుకున్నాడు. ఇది నాఅపరాధచరిత్రం." అని రాంకుమారి కన్నీరుకార్చింది.

వెంకట్రావు నిశ్చేష్టితుడై యేదో ఆలోచనలో మగ్నుడైపోయినాడు. మరల గంటలు ఒకటీ రెండూ మూడు కొట్టినవి.

"రాంకుమారీ! నీవిషయంలో చాలాఘోరమైనఅన్యాయం జరిగింది. గ్రహచారానికేమి చేస్తావు?........ ఇప్పటికే చాలాప్రొద్దయిపోయింది. మళ్లీ రేపుకలుసుకుంటాను:" అని ఆమెనుఓదార్చి కాగిలించుకొని నెత్తిదువ్వి వీపుతట్టి "అయినదైంది. విచారపడవద్దు. మళ్లీ రేపుదర్శనం. సెలవు" అంటూవెళ్లివచ్చినాడు

—

సంఘము: యువకుల కర్తవ్యము

[మొదటిపేజి తరువాయి]

వను— నావాడయందు, నాగ్రామమందు, నా జిల్లాయందు, నాదేశమందు అన్నమువేయనివాడు పోవువాడులేనట్లు చేసినప్పుడే నేను కృతార్థుడను, పుణ్యాత్ముడననితలతును— అనిప్రతిన బూనవలెను.

ఇక్లేమన రెండవకోరతయైన విద్యావిషయమున్ను విద్యార్జనము ఒకసంఘమువారి ప్రత్యేక భారమైయుండెను— వారే బ్రాహ్మణులు ఒక్కొక సద్బ్రాహ్మణు డాకాలములోవడుగులకు పాలయము వలెనుండెడివాడు— జనసామాన్యము అత్యరాన్యులైవనుగానున్నను పాటిలేకుండెను— కాని నేడు ప్రజాయత్త పరిపాలనము మనసంఘమునకొదర్శమైన యీదినములలో ఏస్వల్పసంఖ్యాకులో చదువుకొన్న చాలదు— అశేషజనమువారియును చదువనేర్చినగాని సంఘమునందు తమతమకర్మములు నిర్వహింపజాలరు.

కర్తవ్యము

విద్యాసంస్థలు, పాఠశాలలు,గ్రంథాలయములు మనరాష్ట్రమంతటను నెలకొల్పుట మన యావశ్యము. మనరాష్ట్రమందు గ్రంథాలయోద్యమమున కపారమైన క్షేత్రముగలదు. ఆంధ్ర పఠనమందిరములు కలిపియుండవలెను. మన యాంధ్రభాషకు మనమేతగినంత పరపతికల్పించవలెను. మనవేషముకన్న, మన మతముకన్న, మనల నొక్కతల్లికడుపున పుట్టినబిడ్డలని చూపించగలిగినది మనభాషయే—మనయస్తిత్వమునకే మనజాతీయతకే పునాదియైన మనభాషకు రాష్ట్రమునందరస్థానము కల్గించుటమాపని.

మనలోపములు

ఈసలహాలు వచింపకపోవచ్చును— కొంతవర్తృభావిచెప్పినట్లు "నహ్యెకీయంప్రచప్త మిప్పంతి మృషాహి తేషిణః" రుచికరమనివిన నింపుగా నుండునని, శ్రేయోభిలాషియైనవాడు అసత్యము చెప్పడు— మనయువకులలో ఉద్యోగోత్సాహము మెండుగానున్నది— స్వార్థత్యాగబుద్ధిదయున్నది— కాని కార్యదీక్ష కొరతపడియున్నది— ,ఆరంభించి పరిత్యజంతురు విఘ్నాయత్తులై మధ్యముల్ 'అను మధ్యతరగతికే చెందుచున్నారు—గాని ప్రారబ్ధార్థము నుజ్జగింపరు సుమీ అను ఉత్తమశ్రేణికి చేరునటుల యత్నించవలెను— అదిగాక ఆంధ్రులలోనున్న పారస్పరబలు బహుళసంఘనిర్మాణాభిలాష—కష్టపడి, చెమటయూడ్చి ధనప్రాణములు నష్టము గాకుండగనే కీర్తినిగడించవలెనను పేరాస మహాద్రోహమనినాతలంపు—నాగుర్తరములనరు, నాయకులనుక, ఉపన్యాసపీఠికలను నేటినుండి తావులేదు— నేడుకార్యదీక్ష, సహనశక్తి, సుఖత్యాగబుద్ధి, ధనత్యాగబుద్ధికలవారే నాయకులై ముందునకువచ్చి సంఘమునకుసహకరించగలరుగాని ప్రాంతీయ అటలు, అపూర్వయుక్తులను ప్రసంగించి ఉపన్యాసవేదికపై తారాడుచుండువారికి సంఘమునందు స్థానములేదు— మరియొక యంశముకలదు— నాయకత్వమునకై కీర్తిప్రశంసలకై ప్రాకులాడరాదు— ఇదియొక మనోదౌర్బల్యము కాదు సంఘద్రోహము.వ్యక్తికొక సంఘముగా స్థాపింపబూనినవాడు మనము ముందరకుపోలేము— ఏకొక్క—సంస్థకే ఎంతోమంది నిరంతర కార్యకర్తలు గావలసియుండ మనముపుట్టగొడుగులవలె నిర్మించు లెక్కలేనిసంస్థలకు కర్మకారులు ఎచ్చటనుండివత్తురు? మరియు మనసంస్థలకు నేరుపురుషైనలోపము ధనసహాయము— ధనములేకుండ సంస్థలు కేవలము వ్యక్తులఆదర్శములపై బ్రతుకజాలవు— మనసంస్థల నిర్మించువారివద్దగల మూలధనము ఉత్సాహము— ఒక్కొక్కప్పుడు కీర్తిఅభిలాష, మంత్రతములకు ఎంతకాయలురాలవట్లు ఆదర్శముల చేతను, శిక్షిత ప్రచారికుల చేతను సంస్థలుబ్రతుకజాలవు— ఎవరెంతకార్యనిష్ఠ, సాధునివంటిరెగింపు, సంతతసంవరము వ్యయమునిలుచునో అట్టిసంస్థయే కాలప్రవాహములో నిదజాలును— ఆంధ్రులయందుండు ప్రతిభావిశేషముచే సత్ప్రాయభేదములు మెండు— తమంత యభిప్రాయభేదము కల్గినంతనే మరియొక్కకొత్తజెండా నెలకొల్పుదురు— ఇదిదౌర్బల్యమని యువకులే ప్రసన్నత పర్వతము అనుగుస్తుంచుకొనుచు తమపొరపాట్ల నెరిగింతురుగాక— యువకులు నేడు ఒకకార్యము నుండి మరియొక కార్యమునకు కప్పదాటులు వేయరాదు— గ్రంథాలయములు, పాఠశాలలు యువకులకు శిక్షాస్థానములు— ఏతద్విషయకములైనసంస్థలను జయప్రదముగనడిపించుటకుయువకులు నేర్చినవాడు మరి ముందరజవేయు సమయము మాసన్నమగును— శాలింబాలాలకూడ యువకులసాహస్రం— సిగ్గుపడుట శోకకరం కంతక్పుంగారవా కార్యోత్సాహములు గల్గియుండుట యువకులకంఠభూషణము— ఇంగ్లండు "అటభూములలో" తయారగుచున్నదని చెప్పుదురు—మనరాష్ట్రము మన శాలింభానాలలో పుట్టిపెరుగగలదు— ఏకార్యక్రమమైనను ఎక్కువదీక్షతో, తక్కువమాటలతో నిర్వహించి యువకులు భావిభారమును వహించుటకు సుశిక్షితులై యుందురని ఆశించుచున్నాను—

—

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DEÇCAN

The First-Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

Vol. 12. | Thursdy 15—7—1937 | No. 20

గ్రంథాలయోద్యమము

ఆంధ్రప్రజోద్యమములలో గణింపదగినది గ్రంథాలయోద్యమము. భారతవర్షములో బరోడా తర్వాత తెలుగునాడే యీయుద్యమములో ప్రసిద్ధిగాంచెను. ఆంధ్రులకు నిజముగా మేలొనర్చినది గ్రంథాలయోద్యమమేమో! కాని దీనికి రాజకీయచిహ్నములు లేకపోవుటచేత తెలుగువారు దీనిని తీవ్రముగ తీసికొనియుండలేదని నాయూహ. ఈసమస్యనుగురించి నిరంతరము శ్రద్ధతో పాటుపడినవారు అయ్యంకి వెంకటరమణయ్య [బెజవాడ] గారు ఆయనకష్టమునకు తగిన ప్రతిఫలము రాలేదని చెప్పగలను. బహు ఉద్రేకముతో ఒకయూర పుస్తక భాండాగారమును స్థాపించుట, ఒకసంవత్సరమయ్యేటప్పటికి ఆయుత్సాహము చల్లబడి ఏతద్విషయమై ఉపేక్షవహించుట, ఈప్రకారము అనేకవందల గ్రంథాలయములు బూజుపట్టిపోవుచున్నవి. ఇంతవరకు ఆంధ్రరాష్ట్రమునకు ఒక కేంద్ర గ్రంథాలయమును చూపలేము. గ్రంథాలయ పితామహుడు వెంకటరమణయ్య తన బెజవాడ రామమోహన లైబ్రరీనే మనకేంద్రస్థలో గ్రంథాలయమని గర్వించుకొనుచుండును. ఏమి లాభము? ఆంధ్రవాఙ్మయములో ప్రతిగ్రంథము నందు చూడగలమా? రాజమహేంద్రవరములోని గౌతమీ గ్రంథాలయము గొప్పదే కాని దాని ప్రాముఖ్యత తగ్గిపోయినది. నాయుద్దేశ్యములో ఆంధ్రదేశ గ్రంథాలయములన్నిటిలోకి హైదరాబాదు శ్రీకృష్ణదేవరాయ గ్రంథాలయము అగ్రస్థానమువహించును. గ్రంథాలయ స్థాపన పోషణల విషయములో మంథెనలో శ్రీసురవరం ప్రతాపరెడ్డిగారిచ్చిన సలహాలు మిక్కిలి గమనింపదగినవి.

* * *

ఆంధ్ర ఇతిహాసమండలి

రాజమహేంద్రవరములో జయంతి రామయ్య పంతులు, చిలుకూరి వీరభద్రరావు (కొవ్వూరు) భావరాజు వెంకటకృష్ణరావు (రాజమండ్రి), చిలుకూరి నారాయణరావుగారు (అనంతపురం) మున్నగువారలు ఆంధ్రఇతిహాసమండలిని స్థాపించియుండిరి. ఈసంస్థ స్థాపింపబడి పుష్కరము పైబడిన అయినను యితరరాష్ట్రములలో వృద్ధియైనట్లు పైకిరాలేదు. కాని ఒకటిమాత్రము చెప్పవచ్చును. అంతకుపూర్వము డాక్టరు ఎస్. కృష్ణస్వామియ్యంగారే తెలుగుసీమకుకూడ చరిత్ర నిర్మాతయనుకొన్నది ఆంధ్రులలోకూడ సమర్థులైన చరిత్రకారులు బయలుదేరిరి. మండలి తరఫున మూడునెలలకొక పత్రిక చొప్పున వెలువడుచున్నది. మంచిగ్రంథాలయమున్నది. ఆంధ్రసాహిత్య పరిషత్తు ఆంధ్రమహాసభలకువలెనే యీసంస్థకు స్వంతభవనము కాని పెద్ద మూలధనముకాని లేదు. ఏదో కాలక్షేపమగుచున్నట్లున్నది. మహారాష్ట్రములోను కర్ణాటకములోను ఒక్కొక్కసంస్థ సర్వతోముఖాభివృద్ధిగానున్నట్లు చూడగలము. ఏమిటిదీనికి కారణము? నేనిదివరలో చెప్పినట్లు ఆంధ్రులకు రాజకీయములు రుచించినట్లు యితరవిషయము లంతగా హితవుకావు. కారణము వారు రమారమి వెయ్యిసంవత్సరములు సామ్రాజ్యములను పాలించియుండుటే. తర్వాత సంస్థలు వృద్ధి పొందకుండుటకు పెద్దకారణము యింకొకటి కలదు. ప్రతిష్ఠాపనాస్థాపకులు వారుప్రారంభిం

ఇష్టాగోష్ఠి

—ఆంగీరసుడు

చిన సంస్థనుగురించి ఏకొలది సంవత్సరములో పనిచేసియింకొకయుద్యమములోనికి దుముకుట. ఇది ఆంధ్రులలో సహజమైపోవుచున్నది. ఆంధ్రావనిలోని పెద్దసంస్థాపనలలో ఒక గుంటూరు శారదానికేతనము [మహిళావిశ్వవిద్యాలయము] తప్ప మిగతవన్నియు వెనుకబడియుండుటో లేక అదృశ్యమైపోవుటో జరుగుచున్నవి. విశేష కృషి చేయబడిన బందరు ఆంధ్రజాతీయ కళాశాలయే నామమాత్రమైనప్పుడు యితరములను గూర్చి చెప్పనేల?

* * *

ఆంధ్రుల మేధాలోపము

ఆంధ్రులలో స్వతంత్రమేధ [Creative talent] ను అలవరచుకొనువా రెందరుగలరను నది చాల గొప్పప్రశ్న. దీనిని వితర్కించకుండ నుండలేము. ఇది ఆంధ్రజాతీయ ప్రతిష్ఠనుగురించినవిషయము. ప్రాచీనచరిత్రమాట యటుంచి యిప్పటి ఆంగ్లపరిపాలనలో మొదట 1906-7 సంవత్సరములలో బంగాళీయులవద్దనుండి(వందేమాతరం ఉద్యమము) ఆంధ్రులు ప్రజాహిత రాజకీయ జీవితము నలవరచుకొనిరి-ఇంకొక అనుకరణ ప్రారంభమైనది- ఒక పుష్కరము పాటు [అనగా 1920 వరకు] వంగీయ సాంప్రదాయములనే తెలుగువారు స్వీకరించుచుండిరి. ఇంతలో గాంధిమహాత్ముని సత్యాగ్రహోద్యమము వచ్చినది- ఈ గాంధీతత్త్వమును మరొకపుష్కరము [1932వరకు] విశ్వాసముతో నవలంబించిరి- 1932లో సత్యాగ్రహోద్యమము విరమించగనే సామ్యవాదము ప్రారంభించినది- ఇప్పుడు ఆంధ్రయువకులకు సామ్యవాద సిద్ధాంతములపై మక్కువగలిగినది- తిలకుగారి రాజకీయవిధానమును జీర్ణించుకొనిన వంగీయులుమహారాష్ట్రులు గాంధీతత్త్వమును స్వీకరించుట కొప్పుకొనియుండలేదు- గాంధి కాంగ్రెసును వశపరచుకొనుటచే ఆయన విధానమును కాంగ్రెసుపేరిట ఆ రెండురాష్ట్రములవారుఒప్పుకొని పనిచేసిరి- ఆంధ్రులట్లుకాదు- సమర్థుడైన పరరాష్ట్రీయుడు ఏదైన తీవ్రవిధానమును ప్రతిపాదించుచో తెలుగువారు దూరమాలోచించుటవపరమా కాదాయని వితర్కింపక అవిధానమును నవలంబించుటకు సిద్ధము- తమ[నాయకుల]కు స్వతంత్రమేధాశక్తిని వృద్ధిచేసికొందమను భావములుకాని కనబడవు- అఖిలభారతకాంగ్రెసు సమావేశమునకు ముందుగా ఏఆంధ్రనాయకుని నైననూ భావికార్యక్రమములనుగురించి ప్రశ్నించుడు. "గాంధిగారితో మాట్లాడికాని ఏమి చెప్పలేమని యొకరు, "జవహర్ లాలుగారితో సంప్రతించికాని తేల్చలే"మని మరొకరు చెప్పుదురు- "మన [ఆంధ్ర]వ్యక్తిత్వమేది" యోచించుకొనరు- అంత మరీవిశేషముగా కాకపోయిననూ కీ॥ శే॥ ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పంతులుగారు ఆంధ్ర వ్యక్తిత్వ ప్రకటనకై సదా చూచుచుండిరి- వారి చీరాల పోరాటము జగద్విఖ్యాతి గాంచినది- అప్పుడు ఆంధ్రనాయకులందరు గోపాలకృష్ణునికి తోడ్పడియున్నచో చీరాలసమస్య దిగ్విజయము గాంచియుండెడిది- మహామేధావి ఎస్- శ్రీనివాసయ్యంగారు [మద్రాసు] గోపాలకృష్ణుని ప్రథమజయంతి కధ్యక్షత వహించెను- వారుపన్యసించుచూ "గోపాలకృష్ణయ్యకన్న వల్లభాయిపటేలు అదృష్టవంతుడు- అతనికి గాంధిగారి తోడ్పాటున్నది- ...... నాయుద్దేశములో [శాసనోల్లంఘనా నిర్వహణములో?] గాంధిగారికన్న గోపాలకృష్ణయ్యగారే సమర్థుడు "అనెను- కీ॥ శే॥ డాక్టరు బి- సుబ్రహ్మణ్యముగారు (శీతానగరాశ్రమస్థాపకులు) యిట్లనిరి- [గోపాలకృష్ణుడు మాట్లాడువాక్యములన్నియు సిద్ధాంత సూత్రములు- ఆయనది స్వతంత్రమేధ-......... ఆయనది సర్వతోముఖ విజ్ఞానము." స్వతంత్రమేధను ప్రకటించుటలో ఆంధ్రరత్నమున కాదర్శపురుషుడు-

* * * *

తిరుమలరావు — కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి గారల పోటీ

విశాఖపట్నం జిల్లాలో గిరిగాయ ఢిల్లీ అసెంబ్లీకి రాజీనమాగా కొల్లూరి సూర్యగుప్త (విజయనగరంవకీలు) కాంగ్రెసుతరఫున నిలబెట్టబడి ఏకగ్రీవముగ ఎన్నుకొబడెను- ఉభయ గోదావరి కృష్ణా నియోజకవర్గమునుండి కాశీనాధుని నాగేశ్వరరావుగారు రాజీనమ్నాగా కాంగ్రెసుసంఘములోనే పోటీలు వచ్చినవి- కొందరు కొమ్మారెడ్డి సత్యనారాయణ మూర్తి [ఏలూరుగారు] కావలెననిరి- మరికొందరు మొసలికంటి తిరుమలరావు గారుండవలెననిరి ఇద్దరు యువకులే- ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్ష కార్యదర్శులు ప్రకాశం సాంబమూర్తిగార్లు తిరుమలరావుగారిని సమర్థించినట్లున్నది-

రాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘములో మొదట కొమ్మారెడ్డికి సమ్మతులెక్కువ వచ్చెను- కాని అఖిలభారత పార్లమెంటరీకమిటీ అధ్యక్షుడు వల్లభాయి పటేలుగారుతిరుమల రావుగారినే నియమించిరి-దానిపై సామ్యవాద యువకులకు కోపమువచ్చినది-సత్యనారాయణమూర్తి రైతు యుద్యమములో పనిచేయుచున్నవాడు. తిరుమలరావు రాజనీతివిజ్ఞానమును హెచ్చుగా చదివినసమర్థుడు. మంచి వాచాలకుడు-పటేలు వద్దకు రాయబారము వెళ్ళిరి- కాని ఆతడుతిరుమలరావు నుంచితీరవలెననెనట-అందుచే కొమ్మారెడ్డితన అభ్యర్థిత్వమువదలిరి.ప్రకాశంసాంబమూర్తుల పైకొందరికిచాలకోపము వచ్చినది-ఇప్పుడు కాంగ్రెసుఅభ్యర్థి తిరుమలరావుగారే- వారికి పోటీగారపాటి వెంకట కృష్ణయ్యగారు అనుకన్నయువకుడు ఈయనకుఏపార్టీలేదట- పోటీ నామమాత్రము-కాంగ్రెసుఅభ్యర్థి యేవిధగా జయమందితీరును-

---

Printed and Published by G, Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K: Balakrishna Reddy

హిందీ-ఉర్దూ వివాదము

గాంధిమహాత్ముడు

దేశమునందు వ్యవహరింప బడుచున్న లిపులన్నిటికి దేవనాగర లిపియే మాత్ర్య దేవత

ఉత్తరమున హిందూముసల్మానులచే వాడబడుభాషయే హిందీ,హిందూస్థానీ,ఉర్దు

అవిశ్వాసము, అసహనము అంతముకానంతవర కీ భేదముండితీరును

దేశము౹మనదేశమని, గర్వించునపుడే నేకలిపిభాష యేర్పడును

సమానవ్యవహార నిర్ణయమునకు మతభేదము లంతరాయములు కాగూడదు

ఉర్దూభాషనుగూర్చి నాకుగల అభిప్రాయము ముఖ్యముకై నన్ను ప్రతికూలముగవిమర్శించుచు ఉర్దుపత్రికలలో పలువురువ్రాయుచున్నట్లొకరు తెలియబరచినారు-అవిమర్శకులు నేను పైకి హిందూముసల్మానుల సఖ్యమునకై ఎంతఘోషించుచున్నను; లోపల హిందువు అందరిలోను ఎక్కువ స్వమత పక్షపాతినని వ్రాయుచున్నారు-

ఈవిశేషకుడు నన్నుగూర్చివ్రాయబడినట్లు నాకు తెలిపినవాటిని కాదని నేనుసమర్థించుకొదలచలేదు-హిందూ ముసల్మానుల సఖ్యతను గూర్చినవిషయములో నా సద్భావమునకు నా ప్రవర్తనవిధానమే దృష్టాంతము-

కాని హిందీ-ఉర్దూఅవాదము ఎప్పటికిని క్రొత్తదే-ఈవిషయమును గూర్చి నాఅభిప్రాయములను నేనెన్నియోసారులువెల్లడించియున్నను, వాటినిమరలచెప్పుట దోషముకాదు. నేనుఎట్టికారణములనుగానిచెప్పి సమర్థించుకొనక, నమ్మనఅంశములనుమాత్రము చెప్పి వదలెదను-

[౧]హిందీ. హిందూస్థాని, మరియుఉర్దు-ఉత్తరహిందూస్థానములో దేవనాగరిలిపిలోగాని, ఫార్సీలిపిలోగాని వ్రాయబడుచు ఉత్తరమున హిందూముసల్మానులచే మాట్లాడబడుభాషకొక్కదానికే ఇవన్నియు పేర్లు-

[౨] ఉర్దుఅనుపదము వాడుకలోకివచ్చుటకుపూర్వము హిందీఅనుపదమే హిందూ ముసల్మానులువాడు భాషను తెల్పుట కుపయోగించబడుచుండెను-

[౩]హిందూస్థానీయనుమాటకూడ తరువాత [ఎప్పటినుండియో నాకు కాలముసరిగా తెలియదు] ఆదేభాషను తెలుపుట కుపయోగించబడుచుండెను।

(౪) హిందువులును ముసల్మానులును ఉత్తరహిందూస్థానములో సామాన్యజనులకు అర్థముగునట్టిభాషనుమాట్లాడుటకు యత్నించవలెను;

[౫]అదేసమయమున అనేకహిందువులు సంస్కృత పదములను, ముసల్మానులు ఫార్సీ లేక అరబ్బీపదములను ఉపయోగించుట మానుకొనరు-ఒకరొకరియందు అవిశ్వాసము, అసహనము లేకుండుట తొలగవంతవరకు దానికిసమము ఓర్చుకొనవలెను- ఒకతరగతి ముసల్మానులభావములను తెలిసికొనగోరుహిందువులు ఫార్సీలిపిలోవ్రాయబడుఉర్దు చదువగలరు-ఇట్లే ఒకతరగతిహిందువుల భావముల నెరుగగోరుముసల్మానులు దేవనాగరిలిపిలో వ్రాయబడుహిందీ చదివెదరు-

[౬] తుదకు మనహృదయములు సమానములై, మనమందరము భిన్నభిన్న రాష్ట్రములుగాక భారతదేశమంతయు మనదేశమనిగ్రహించుచు, ఒకచెట్టునపండిన వేర్వేరుపండ్ల నేరీతిగ తెలిసికొని అనుభవింతుమో అట్లేభిన్నమతములు ఒకమూలనుండియే వచ్చినమతములని నమ్మినపుడు-మనము రాష్ట్రములలో ఉపయోగమునకురాష్ట్రభాషల నుంచుకొని యాలద్భారతోపయోగమునకు ఏకలిపిగలఒకభాషను ఉపయోగించగలస్థితికి వత్తుము-

(౭) హిందీయొక్క ఒకలిపినిగాని ఒక్క స్వరూపమునుగాని ఏఒక్కరాష్ట్రమునకుగాని లేక జిల్లాలకుగాని బలాత్కారముగ అంటగట్టుటకు యత్నించుట దేశముయొక్క నిజమైన క్షేమమునకు భంగకరము;

[౮] అందరును సమానముగవాడుకొనదగినభాషను నిర్ణయించుటకై ఆలోచించునపుడు మత సంబంధములగు భేదములను అడ్డము తేరాదు;

(౯) రోమనులిపిభారతదేశమునకు సామాన్యలిపిగనుండజాలదు:ఉండరాదు- ఫార్సీ దేవనాగరీలిపులలో ఒకటిఉండదగును- నిజముగ దేవనాగరిలిపి విలువగలదియగుటయేగాక, రాష్ట్రములందు వాడుకలోనుండు నానాలిపిలీ దేవనాగరలిపినుండియే ఉద్భవించినవిగనుక, దేవనాగరిలిపియే భారతదేశమున కంతటికిని సామాన్యభాషగ నుండదగినది మరియు అది అన్నిటికంటె సులువుగనేర్చుకొన వీలైనది-అయినను, దానిని ముసల్మానులకుగాని, ఆకారణముచే ఆలిపితెలియని ఇతరులకుగాని బలాత్కారముగఅంటగట్టుటకు ప్రయత్నము చేయరాదు.

(౧౦) ఉర్దుగాక హిందీవేరుగనున్నదని చెప్పవీలగుచో, ఇండూరులో నాసూచనపై హిందీసాహిత్యసమ్మేళనమువారు ఇపుడు ౧౦ అంశములలో చేప్పబడినలక్షణములనుఆంగీకరించినపుడు నాగపూరులోగూడ నాసూచనపై భారతీయసాహిత్యపరిషత్తువారుఇదేలక్షణములనుఅంగీకరించి భిన్నరాష్ట్రీయుల పరస్పరవ్యవహారమున కుపయోగింపబడుభాషకు హిందీ లేక హిందూస్థానియని నామకరణము చేసి,హిందూముసల్మానులకిరువురకును తాము సమానముగ వాడుభాషను వృద్ధి చేయు ప్రయత్నమునతోడ్పడుటకును, తమ రాష్ట్రములోని అత్యుత్తమభావములను ఆసమానభాషలో సర్వులకు అర్థమగునట్లుచేయుటకును సంపూర్ణమైన అవకాశము నొసగుటవలన నేను ఉర్దుసేవ చేసితిని-

—

హాస్లా

౮-౧౦-౪౬

ఈ గ్రామమునందు జరిగిన హిందూమహమ్మదీయ పోరాటసందర్భములో యింతవరకు పోలీసువారు ౨౩ రిని నిర్బంధించిరి. కాని ౨౩ రు సశస్త్రులై భీమరావు (పోలీసుపటేలు)యింటిలోకివెళ్లి భీమరావు, మాణిక్యారావు, హీరాబాయిల చంపి అనేకులగాయపరచి పారిపోయినటుల పోలీసువారికి దెలిసినది. వీరిపై ౨౪౩, ౧౨౪ సెక్షన్లకు పోలీసు ప్రయత్నించుచున్నది. పరస్థితిమాత్రము పోలీసువశము నందేగలవు.

—

భావనగరు రైతుల ఋణవిమోచన పరిష్కారము

ఇటీవలి వ్యవసాయకుల ఋణభారసమస్యను గూర్చియు, వారలఋణావసరసమస్యనుగూర్చియు పరిశీలనగావించిన "రిజర్వుబ్యాంకు ఆఫు ఇండియా"వారు "ఋణసమస్యకును, రైతుసంపాదనశక్తియు, కొనుశక్తియు హెచ్చుటకును చాల సన్నిహితసంబంధముగలద"ని చెప్పినారు. అందుకై బ్యాంకుయొక్క అధికారులు "అన్నిరాష్ట్రములప్రభుత్వములును వ్యవసాయకునికి తగిన లాభకరమైన ఉపవృత్తులను కనుగొని అవలంబింపజేయ"వలెనని సూచించినారు మరియొకప్రచురణములో ఆఅధికారులు, వ్యవసాయకుని ఋణభారమును తగ్గించి తుదకుసాంతముతీసివేయుటకును, ముందు ఆతనికికావలసినఅప్పు పుట్టునట్లుచేయుటకును, ఆతని ఆర్థికజీవనమును ఒకక్రమపద్ధతి ననుసరించునట్లుచేయుటకును. చేయబడుప్రయత్నములు ఫలించవలెననిన, ఇపుడు ముఖ్యముగజరుగవలసినపని వ్యవసాయకుడు ఎక్కువ మిగిలించుకొనలేకపోయినను, ఆతనిఖర్చునకు సరిపోవు ఆదాయమైనను ఉండునట్లుచేయవలెను. వ్యవసాయకుల ఋణభారమునుతీర్చుటకును ముందుకు వారలకు తగినపరపతిసదుపాయముల నేర్పరచుటకును భావనగరుసంస్థానములో గొప్పప్రయత్నములు చేయబడినవి. ఆసంస్థానప్రభుత్వము వారిటీవల ప్రకటించిన ఒకనివేదికనుబట్టి, ఆసంస్థానములో వ్యవసాయకులకై సంపాదించబడిన లాభములు స్థిరముగనుండునట్లుచేయుటకును, మరల వారలు అప్పులపాలుగాకుండునట్లు చేయుటకును గైకొనబడినట్టియు విధినిషేధాత్మకములగుచర్యలను ఎట్టివో తెలిసికొనవచ్చును. ఈచర్యలు ఎంతవరకు సాఫల్యమునొందునో కాలక్రమమునగాని తెలియదు. కాని ఈచర్యలలో కొన్నిటిని గ్రామసేవజేయువారలు తెలిసికొన కుతూహలపడుచుందురు.

ఈచర్యలలో ముఖ్యములైనవి గ్రామపంచాయతుల నిర్మాణము, జనసామాన్య విద్యాసౌకర్యమునకేర్పాటులు. సాంఘిక కార్యములకైచేయుఖర్చుతగ్గించుట, భూములను చీలికలుకాకుండచేయుట, పశువులమేతకై గడ్డిని నిల్వయుంచి సంరక్షించుట. శుద్ధమైనవిత్తనములను తయారుచేయునట్లు ఏర్పాటుచేయుట, పశువులనుబాగుచేయుట, బావులసేద్యము ప్రోత్సహించి వ్యాపింపజేయుట, పొరంబోకుభూములపై అడవులను పెంచుట, ఎక్కువలాభకరములైన చౌకయైన వ్యవసాయపద్ధతులవలంబింపజేయుట, కాని "రిజర్వు బ్యాంకు ఆఫుఇండియా"వారివలననే, సంస్థానాధికారులును ఉపవృత్తిని. గ్రామపరిశ్రమలను ప్రోత్సహించుట ముఖ్యమని నమ్ముచున్నారు. ఇదివరలో కొంతకాలమునుండి చేతితోనూలువడుకుట, చేతితోనేయుట — ఈపరిశ్రమలను ప్రోత్సహించుటకు సక్రమములైనయత్నములు చేయబడినవి- మరి ఇటీవల ప్రత్తివిత్తులుతీయు చేతిపరిశ్రమ ప్రవేశపెట్టబడినది- ఇదిఅందరిచేతను అభిమానించబడుచున్నది- ఏలనన, యంత్రములోదూదినుండి విడదీసిన ప్రత్తివిత్తనములు వ్యవసాయమునకు ఎక్కువ ఉపయోగకరములగుటయేగాక, కావలసినపరిమాణముకూడ తక్కువ. ఈఅనుభవమువలన మంచివిత్తనము తెంపుతేకుండనొరకుటకు చేతితో విత్తనములను తీయుటయే శ్రేష్ఠమని తెలసినది. కాబట్టి సంస్థానాధికారులు తమరైతులకు వారలపొలమునుండి వారివారి కుటుంబములకు కావలసినగుడ్డలకును, వ్యవసాయమునకు కావలసినవిత్తనములకును చాలినంత ప్రత్తికాయలను ఏరుకొనియుంచవలసినదిగ చెప్పుచున్నారు.

ఈసంస్థానములో తులనచేయబడుచున్నట్లు చెప్పబడు ఇంకొకసూచన ఏమనగా, క్రుళ్లిన మాంసమును ఎరువుగనుపయోగించుట ఈసంస్థానములో ఎరువుచాలినంతదొరకదు- వ్యవసాయకులు చచ్చినపశువుల మాంసమును భూమికి ఎరువుగ నుపయోగించుచో, వారలు తమభూములసత్తువను ఎక్కువజేసినవారగుటయే గాక, కాలక్రమమున ఆట్టిమాంసము ఎక్కువగలభించుచో మిగిలినదానిని, అవసరమగు ఇతరస్థలములకు ఎగుమతిచేయగలుగుదురు- చచ్చినపశువులమాంసమును ఈవిధముగ ఉపయోగించుట వాడుకయగుచో, నిష్కర్షులగు హరిజనులలో ఇప్పటికిని ఉండు చచ్చిన గొడ్డుమాంసము తినునలవాటు హరిజనసేవకుల ప్రబోధముచేత గాని, ప్రభుత్వాజ్ఞలచేగాని సాధ్యపడుదానికంటె ఎక్కువత్వరలోనశించగలదని అప్రచురణములో ఆశవెలిబుచ్చబడినది- మఱియు ఇపుడు బయటిరాష్ట్రములవారలకును విదేశములలో ఎముకలపొడిచేయు యంత్రశాలలకును అమ్మబడుఎముకలను సంస్థానములోనే ఎముకలపొడిచేసికొనవలయుననియు సలహాయొసగబడినది- భావనగరు సంస్థానమందు కొన్నిగ్రామములలో వ్యవసాయకులు ఎముకలను భద్రపరచియుంచి, వాటినిఎరువుకై ఉపయోగించుచున్నారు- వారటుల చేయుటకుముందు, ఆఎముకలు బొగ్గుకాకుండ కొంచెముకాల్చబడును పిమ్మట అవిపొడిచేయబడి ఎరువుగ వాడబడును- వ్యవసాయకులు చచ్చినపశువులమాంసమును, ఎముకలను ఇట్లుధారాళముగ నుపయోగించి లాభముపొందుచుండుచో, కొద్దికాలములోనే, మనమధ్యనుండి, ఎంతఅన్యాయమైనను గ్రామములోజనులను కొందరిని మరికొందరినుండి వేరుచేయు ఒకఅంశము నశించిపోగలదు-

వి. ఎల్. మెహతా